# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 04-04-2024 | సంపుటి: 17 | సంచిక: 25 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కేమేట్ సైన్స్ కంపెనీప్రతినిధులతో తుమ్మల భేటీ

**సాగులో పురుగమందులపై చర్చలు**



హైదరాబాద్,ఏప్రిల్3: కేమేట్ సైన్స్ కంపెనీప్రతినిధులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం భేటీ అయ్యారు. వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో వ్యవసాయ రంగం తీవ్ర మిగతా 2లో..

## వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

**తిరువనంతపురంలో నామినేషన్‌వేసిన శశిథరూర్**

**ప్రజాస్వామ్య పరిరక్షణకు కలసిరావాలని రాహుల్ పిలుపు**

**వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ**



తిరువనంతపురం,ఏప్రిల్3: కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ ని యోజకవర్గం నుంచి బుధవారంనాడు మిగతా 2లో..

# ఏ4గా రాధాకిషన్‌రావు


## రాధాకిషన్‌రావుకు ఏడు రోజుల పోలీస్ కస్టడీ

చట్టవిరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల ప్రొఫైల్స్

నిఘా పెట్టేందుకు కుట్రపన్ని నిందితులు

రిమాండ్ రిపోర్టులో పోలీసుల వెల్లడి

ప్రణీత్‌రావు బెయిల్ విచారణ 8కి వాయిదా



హైదరాబాద్,ఏప్రిల్3: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును ఏడు రోజుల పోలీసు కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గురువారం 4వ తేదీ నుంచి ఈనెల 10వ తేదీ వరకు పంజాగుట్ట పోలీసులు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏడు రోజుల పోలీసు కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన్ను ఏ4గా చేర్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతో భవ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాద్ నుంచి రూ.70 లక్షలు సీజ్ చేసినట్లు రాధాకిషన్‌రావు విచారణలో వెల్లడించారు. దుబ్బాక ఉప ఎన్నిక సందర్భంగా రఘునందన్‌రావు, ఆయన బంధువుల నుంచి రూ.కోటి సీజ్ చేశామని అంగీకరించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చెందిన రూ.3.50 కోట్లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. 2016లో ఓ వర్గానికి చెందిన అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల ఫోన్లపై నిఘా పెట్టేందుకే నిందితులంతా కూడబలుక్కొని కుట్ర పన్నారని పంజాగుట్ట పోలీసులు న్యాయస్థానానికి నివేదించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రణీత్‌రావుతో కలిసి భుజంగరావు, తిరుపతన్నలు చట్టవిరుద్ధంగా ప్రైవేటు మిగతా 12లో..



# రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు

## పర్యావరణ విధ్వంసంతో ఉష్ణోగ్రతల్లో మార్పు

## ఎప్పుడూ లేనంతగా రికార్డుస్థాయి ఎండలు

న్యూఢిల్లీ,ఏప్రిల్3: రాష్ట్రంలో భానుడు భగ్గు మంటున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 43.2 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వైద్యారోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరింది. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం సలహాలు, సూచనలు జారీ చేశారు. ఎండలో పనిచేయడం, ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని చెప్పారు. పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని సూచించారు. మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎకువగా నమోదవడం, విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలని సూచించారు. జంటనగరాల్లోనూ ఎండలు మండుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 41-42 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో వడగాల్పుల ప్రభావం అధికంగా కనిపిస్తోంది. జనసంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అత్యధికంగా మూసాపేట- 41.9, ఖైరతాబాద్, చందానగర్- 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం, ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో గత 122 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా మార్చి నెలలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. పశ్చిమ అలజడులు లేకపోవడం వల్ల వర్షపాతంలో లోటు ఏర్పడిందని, అందుకే ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని వివరించింది. గతేడాది తక్కువ వర్షపాతం నమోదైందని, అది సాధారణం కన్నా 71 శాతం తక్కువని తెలిపింది. 1901 మార్చి నుంచి ఇంత తక్కువ నమోదు కావడం ఇది మూడోసారని చెప్పింది.**

# తైవాన్‌లో భారీ భూకంపం

## రిక్టర్ స్కేలుపై 7.4గా నమోదు

## నేలకొరిగిన పలు భవనాలు




తైపీ,ఏప్రిల్3: తైవాన్ సహా జపాన్ దక్షిణ ప్రాంతంలోని దీవులను భారీ భూకంపం అతలాకుతలం చేసింది. తైవాన్ కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఈ విపత్తు సంభవించింది. ఆ దేశ 'భూకంప పర్యవేక్షణ సంస్థ' ప్రకంపనల తీవ్రతను రిక్టర్ స్కేల్‌పై 7.2గా గుర్తించగా.. 'అమెరికా జియోలాజికల్ సర్వే దీన్ని 7.4గా పేర్కొంది. తైవాన్‌లోని హువాలియెన్ పట్టణానికి నైరుతి దిశలో 18 కిలోమీటర్ల దూరం, 35 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తర్వాత 6.5 తీవ్రతతో మరో భూకంపం కూడా సంభవించినట్లు యూఎస్‌జీఎస్ వెల్లడించింది. మిగతా 12లో..

## ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి

### ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు

హైదరాబాద్,ఏప్రిల్3: తెలంగాణలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలక్షన్ కమిషనర్ పలు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పెట్రోలియం సంస్థలు, రైల్వేతో ఒప్పందం కుదుర్చుకున్నారు. బీఆర్కే భవన్‌లో ఓటర్ అవేర్‌నెస్ మిగతా 12లో..



## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో 13మంది నక్సల్స్ మృతి

### ఎన్‌కౌంటర్ ముగిసిందన్న భద్రతాబలగాలు

బిజాపూర్,ఏప్రిల్3: ఛత్తీస్‌గఢ్ లోని బిజాపూర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ ఘటనలో మృతుల సంఖ్య 13కు చేరింది. భద్రతాదళాలకు, నక్సల్స్ మధ్య హోరాహోరీగా జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 13 మంది నక్సల్స్ హతమయ్యారు. పలువురు నక్సల్స్ గాయపడ్డారు. మిగతా 12లో..



## శివబాలకృష్ణకు బెయిల్

### ఛార్జ్‌షీట్ దాఖలులో ఆలస్యంతో కోర్టు నిర్ణయం

హైదరాబాద్,ఏప్రిల్3: రెరా మాజీ కార్యదర్శి శివ బాలకృష్ణకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జనవరి 25న శివ బాలకృష్ణ అరెస్టయిన విషయం తెలిసిందే. నిర్ణీత 60 రోజుల్లో ఛార్జిషీట్ వేయకపోవడంతో శివబాలకృష్ణకు కోర్టు బెయిల్ ఇచ్చింది. రూ.లక్ష, ఇద్దరు వ్యక్తుల పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేసింది. అయితే, అనుమతి లేకుండా దేశం విడిచి మిగతా 12లో..

## తాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత

### పదిమంది ఐఏఎస్‌లకు బాధ్యతలు అప్పగింత



హైదరాబాద్,ఏప్రిల్3: తెలంగాణలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. 33 జిల్లాలకు 10 మంది ఐఏఎస్‌లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో తాగునీటి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించింది. జులై చివరి వరకు ఈ ప్రత్యేక అధికారులు సెలవు పెట్టకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పాటు ప్రస్తుత ఎండల తీవ్రత కారణంగా జలాశయాలు, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు తాగు అవసరాలకు మినహా సాగుకు ఎంతమాత్రం నీటిని ఇవ్వలేని పరిస్థితి (డెడ్ స్టోరేజి)కి చేరాయి. భూగర్భ జలమట్టాలు సైతం గత పదేళ్లలో ఎన్నడూ లేనిస్థాయిలో పడిపోయాయి. ఈ నేపథ్యంలో నీటి వృథాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## మోడీ హయాంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

**బిఆర్ఎస్ హయాంలోనే కరువుకాలం మొదలు**

**బిఆర్ఎస్‌కు ఒక్కసీటూ రాదన్న మంత్రి ఉత్తమ్**

సూర్యాపేట,ఏప్రిల్3: ప్రధాని మోదీ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని..మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్ళ స్వాతంత్య్రం అనంతరం ఇలా జరగడం ఇదే ప్రథమమని అన్నారు. మరోసారి మోదీ అధికారంలోకి వస్తే దేశం ఇంకా ప్రమాదంలో మిగతా 12లో..



## రేవంత్‌పై అవాకులు చవాకులు

# మానాలి

ఫోన్ ట్యాపింగ్‌లో చట్ట ప్రకారమే చర్యలు

ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతాం

మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్3: ఫోన్ ట్యాపింగ్ అంశం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఫోట్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా ఈ అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్‌లో అందరూ బయటకి వస్తారన్నారు. అందరి ఫోన్‌లు ట్యాప్ చేశారని.. విచారణలో అన్నీ బయటకు వస్తాయని తెలిపారు. కేటీఆర్ నోటీసులు ఇచ్చుకుంటే ఇచ్చుకో అని అన్నారు. మిగతా 12లో..



## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి మంటలు

మేనేజర్ రవి సహా మరో ఆరుగురు మృత్యువాత

సహాయక చర్యలు ముమ్మరం.. రంగంలోకి దిగిన ఫైరింజన్లు

సంగారెడ్డి,ఏప్రిల్3: జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం రియాక్టర్ పేలి మంటలు భారీగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదంలో పరిశ్రమ డైరెక్టర్ రవితో పాటు మరో ఆరుగురు కార్మికులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులను బయటకు తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో ఎస్బీ పరిశ్రమలో మేనేజర్ గా చేస్తున్న రవి మృతి మిగతా 12లో..



# సంపాదకీయం

## అవినీతిపై చర్యలకు ఉపక్రమించాలి

విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అ వినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సిఎం రేవంత్ కూడా పత్రికా ముఖంగా ప్రకటిస్తున్నారు. అయినా సిగ్గూఎగ్గూ లేకుండా ఎదురుదాడే మంత్రం అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది. నిజానికి ఇంతటి విధ్వంసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరగలేదు. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ సిఎం పదవి కత్తిమీద సాము లాంటిదే. ఈ క్రమంలో అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజా మద్దతు రేవంత్‌కు దక్కుతుంది. ఇప్పటికీ విపక్ష బిఆర్ఎస్ చేస్తున్న గోలను ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ..కెసిఆర్ అవినీతి పాలనను ఎండగడుతూనే ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. అలాగే రేవంత్ కూడా త్రివిక్రముడిగా ముందుకు సాగాలి. ఇటు అంతర్గత శతృవులను, అటు బాహ్య శతృవులను ఎదుర్కోవాలి. ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపిలను కూడా ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్ఇనకలు ఇందుకు అతిపెద్ద పరీక్ష పెట్టబోతు న్నాయి. ఎందుకంటే బిఆర్ఎస్, బిజెపి లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని స్వయంగా సిఎం ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణం గా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చు కోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఢీకొనే ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రధానంగా కెసిఆర్‌ను ధైర్యంగా విమర్శిస్తూ.. అవినీతి కేసులను బట్టబయలు చేస్తూ ముందుకు సాగడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు ఈ విషయం గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రానీయరు. అయినా కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచేలా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటితే రేవంత్ మరింత బలోపేతం అవుతారు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. సహజంగానే బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా ఉంటంది. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. కేసీఆర్‌కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అందుకే తన మాటే శాసనం అన్న రీతిలో సాగారు. అనేక అవకతవకలను వెలికితీస్తున్న క్రమంలో ఇక్కడే సిఎంగా రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకు పోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. ఈ క్రమంలో బిఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూనే ప్రజల సంక్షేమం కోరి ముందుకు సాగాలి. పనుల్లో వేగం పెంచాలి. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేయాలి. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఎన్నికలయ్యాక వేగంగా ప్రజల్లో సమస్యలపై పరిష్కారానికి చర్యలకు పూనుకోవాలి. వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. కెసిఆర్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొడుతూనే..వారి అవినీతిపై వేగంగా చర్యలకు ఉపక్రమించాలి. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేస్తే ప్రజలు కూడా నమ్మరు. చేసిన ఆరోపనలను నిరూపించగలగాలి. అప్పుడే ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడుతుంది.

# రఘురామ కోసం సీటు మార్చే యత్నం

### నర్సాపురం బదులు ఏలూరు ఇచ్చే ప్రతిపాదన
### యనమల కుటుంబానికి అత్యధిక సీట్లపై పార్టీలో చర్చ
### అనపర్తి కోసం పట్టుబడుతున్న నల్లమిల్లి
### బిజెపితో చర్చలు జరుపుతున్న టిడిపి

అమరావతి,ఏప్రిల్3 :

నర్సాపురం నుంచి టిడిపి అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి రఘురామ కృష్ణంరాజును పోటీ చేయేంచేందుకు టిడిపి మల్లగుల్లాలు పడుతోంది. పొత్తులో భాగంగా ఈ సీటు బిజెపి ఖాతాలో పడింది. ఈ క్రమంలో బీజేపీ తీసుకున్న సీట్లలో కొన్ని మార్పు, చేర్పులు కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం విషయంలో బీజేపీ, టీడీపీ మధ్య చర్చలు జరుగుతున్నాయి. రఘురామకృష్ణరాజును ఎట్టి పరిస్థితుల్లోనూ పోటీకి నిలబెట్టాలని ప్రయత్నిస్తున్న టీడీపీ .. బీజేపీ



హైకమాండ్ ముందు ఓ ప్రతిపాదన పెట్టినట్లుగా తెలుస్తోంది. ఏలూరు ఎంపీ సీటును తీసుకుని.. నర్సాపురం ఎంపీ సీటును టీడీపీకి ఇచ్చేయాలని అడుగుతున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంపై స్పష్టత ఉండబట్టే.. రఘురామకృష్ణరాజు తానుపోటీలో ఉంటానని గట్టి నమ్మకంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఏలూరు నుంచి టీడీపీ పుట్టా మహేష్ యాదవ్‌కు సీటు ఇచ్చింది. ఆయన యనమల అల్లుడు. పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు. ఆయన కడప జిల్లా మైదుకూరు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. యనమల కుమార్తె తుని నుంచి పోటీ చేస్తోంది. ఇలాంటి సమయంలో మహేష్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వాల్సినంత అవసరం ఏముందన్న చర్చ ఆ పార్టీలో జరిగింది.

ఏలూరులో బీసీకి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.. చివరికి మహేష్ యాదవ్ మాత్రమే కనిపించారు. నిజానికి ఏలూరు సీటు బీజేపీ తీసుకుంటుందన్న చర్చ మొదట్లో నడిచింది. తర్వాత టీడీపీ ఖాతాలోకి వచ్చింది. నర్సాపురం టిక్కెట్ రఘురామకు బీజేపీ కేటాయించి ఉంటే అసలు సమస్య వచ్చేది కాదు. బీజేపీ అంతర్గత రాజకీయాల కారణంగా ఈ సమస్య ఉత్పన్నమయింది. రఘురామకు టిక్కెట్ కేటాయించేలేము అనుకున్నప్పుడు.. వేరే నియోజకవర్గాన్ని బీజేపీ ఆప్షన్ గా తీసుకున్నట్లయితే బాగుండేదన్న అభిప్రాయం ఉంది. రఘురామకు టిక్కెట్ ఇవ్వకపోవడం.. జగన్ కు బలం అన్న పరిస్థితి రావడంతో టీడీపీ ఆయనను నిలబెట్టాలని నిర్ణయించుకుంది. ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయి. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా సీట్ల ఖరారులో ముఖ్య నేతలు సీట్లు కోల్పోయారు. టీడీపీ 144 అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తోంది. ఇప్పటికే సీట్లకు అభ్యర్దులను ఖరారు చేసింది. టీడీపీ నుంచి అనపర్తి సీటు దక్కించుకున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రచారం చేసుకుంటున్న వేళ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. అనపర్తి సీటు పొత్తులో భాగంగా బీజేపీకి దక్కింది. అక్కడ నుంచి బీజేపీ తమ అభ్యర్దిని ప్రకటించింది. దీంతో, నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి తో పాటుగా ఆయన మద్దతు దారులు ఆగ్రహం వ్యక్తం చేసారు. తాను స్వతంత్రంగా పోటీ చేసేందుకు రామకృష్ణారెడ్డి సిద్దమయ్యారు. నియోజకవర్గ పరిధిలో ప్రచారం ప్రారంభించారు. ఆనపర్తిలో బీజేపీ అభ్యర్థి చాలా బలహీనంగా ఉన్నారు. రెండు రోజుల్లో రామకృష్ణారెడ్డికి అనుకూలమైన నిర్ణయం తీసుకుంటానని చెప్పినట్లు సమాచారం. బీజేపీ అనపర్తి సీటు వదులుకోవాలంటే అదే జిల్లాలో మరో స్థానం కోరుతున్నట్లు పార్టీ నేతల్లో చర్చ సాగుతోంది. రాజమండ్రి సిటీ లేదా రూరల్ ఇవ్వాలనేది బీజేపీ నేతల తాజా డిమాండ్‌గా చెబుతున్నారు. దీని పైన చంద్రబాబు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రామకృష్ణారెడ్డికి భవిష్యత్ పైన హామీ ఇస్తార..లేక..సీటు మార్పు చేసి బీజేపీకి మరో స్థానం కేటాయిస్తారా అనేది ఇప్పుడు గోదావరి జిల్లా రాజకీయాల్లో ఆసక్తి కరంగా మారుతోంది. అయితే పట్టుదలకు పోయి ఓడిపోవడం కన్నా.. టీడీపీ నుంచి రామకృష్ణారెడ్డి పోటీ చేయడమే మంచిదన్న వాదన వినిపిస్తోంది. ఆయన బీజేపీ నుంచి పోటీ చేయమన్న ప్రతిపాదన వచ్చినా.. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అంగీకరించలేదని చెబుతున్నారు. అనకాపల్లి జిల్లా ఎంపీ స్థానం పరిధిలో ఉన్న రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు తథ్యమనే ప్రచారం జరుగుతోంది. ఈ వార్త అనకాపల్లి రాజకీయవర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. అనకాపల్లి ఎంపీ నియోజవర్గ పరిధిలో ఉన్న యలమంచిలి, మాడుగుల స్థానాల్లో అభ్యర్థుల్ని మార్చనున్నట్టుగా ముమ్మర ప్రచారం సాగుతోంది. ఈ మేరకు అధిష్టానం రంగంలోకి దిగిందనే వార్తలు వినిపిస్తున్నాయి. మాడుగుల స్థానాన్ని టీడీపీ నుంచి పైలా ప్రసాద్‌కు కేటాయించారు. అయితే తొలి నుంచీ పైలా ప్రసాద్ అభ్యర్థిత్వంపై స్థానికంగా వ్యతిరేకత వస్తూనే ఉంది. దీంతో అభ్యర్థిని మారుస్తారనే ప్రచారం తొలిరోజు నుంచీ మొదలైంది. తాజాగా బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కూడా ఇదే అభిప్రాయాన్ని టీడీపీ అధిష్టానానికి చేరవేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మాడుగుల స్థానాన్ని బండారు సత్యనారాయణమూర్తికి కేటాయించాలని కూడా సీఎం రమేష్ సూచించినట్టుగా తెలిసింది. ఈ మేరకు బండారు సత్యనారాయణమూర్తికి ఇప్పటికే అధిష్టానం నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం. మాడుగుల స్థానాన్ని బండారు సత్యనారాయణమూర్తికి కేటాయిస్తే అటు ఎంపీ, ఇటు అసెంబ్లీ స్థానాలకు ప్రయోజనం ఉంటుందని సీఎం రమేష్ యోచిస్తున్నారని సమాచారం. అలాగే ఇప్పటికే అలక మీద ఉన్న బండారు సత్యనారాయణమూర్తికి న్యాయం చేసినట్టు అవుతుందని భావిస్తున్నారు. యలమంచిలి నుంచి జనసేన అభ్యర్థిగా సుందరపు విజయ్‌కుమార్ బరిలో ఉన్నారు. కానీ విజయ్‌కుమార్ ఈ స్థానంలో గట్టిపోటీ ఇవ్వలేకపోతున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ భావిస్తున్నారు. యలమంచిలి సీటు విషయంలో పరిశీలించి తదుపరి నిర్ణయం నిమిత్తం ఏం చేయాలో తేల్చాలని జనసేన నేత కొణతాల రామకృష్ణ, టీడీపీ నేత పీలా గోవింద్ సత్యనారాయణలకు బాధ్యతలు అప్పగించినట్టుగా తెలిసింది. రెండు రోజుల్లోగా దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరినట్టుగా తెలిసింది. మరోవైపు ఎలమంచిలి సీట్ నుంచి బీజేపీ అభ్యర్థి పోటీ చేయడానికి భావిస్తున్నట్లు ప్రచారం... కాపు సామాజిక వర్గానికి చెందిన నేతను ఇక్కడి నుంచి బరిలో నిలపాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో యలమంచిలి స్థానాన్ని మార్పు చేయడం కచ్చితంగా జరుగుతుందని తెలిసింది. సీఎం రమేష్ ఒత్తిడి మేరకు హుటాహుటిన టీడీపీ, బిజెపి , జనసేన అధిష్టానం ఈ రెండు సీట్లపై దృష్టి సారించిందనే ప్రచారం సాగుతోంది. వీటిపై ఒకటి, రెండు రోజుల్లోనే ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎలా చూసినా కొన్ని కీలక సీట్ల విషయంలో మార్పు చేర్పులు జరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# మోసకారి చంద్రబాబుకు..ప్రజలకు మధ్య యుద్ధం

### బాబు పేరు చెబితే ఒక్క మంచిపనైనా గుర్తుకు వస్తుందా
### నేను ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నా
### పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసిన జగన్
### కుప్పం అబ్యర్థిని గెలిపిస్తే కేబినేట్‌లో చోటిస్తానని హామీ
### చిత్తూరు జిల్లా పూతలపట్టు బైపాస్‌లో మేమంతా సిద్దం సభలో జగన్

చిత్తూరు,ఏప్రిల్3 :

ఈ ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ యుద్ధంలో



తాను ప్రజలపక్షాన ఉన్నానన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 7వ రోజు బుధవారం సాయంత్రం చిత్తూరు జిల్లా పూతలపట్టు బైపాస్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, పూతలపట్టులో జన మహా సముద్రం కనిపిస్తోందన్నారు. అలాగే వేదికపై నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను పరిచయం చేశారు. వారినంతా గెలిపించాలన్నారు. కుప్పంలో మీ బిసి అభ్యర్థిని గెలిపిస్తే నా పక్కన కేబినేట్లోఓ కూర్చో బెట్టుకుంటానని అన్నారు. రోజా తదితరులను కూడా ప్రజలకు పరిచయం చేసి గెలిపించాలన్నారు. మంచి వైపున నిలబడి యుద్ధం చేయడానికి మీరంతా సిద్ధమా? అంటూ ప్రశ్నించారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రతి ఇంటికి మంచి చేశాం. ఒక వైపు విశ్వసనీయత, మరో వైపు మోసం.. నిజం ఒక వైపు, అబద్ధం మరో వైపు ఉన్నాయి. అబద్ధం, మోసం, అన్యాయం, తిరగోమనం, చీకటిని రిటర్న్ గిఫ్ట్‌గా ఇచ్చిన చంద్రబాబు మనముందే ఉన్నారు. ఒక్కడి పోరాటానికి ఇంతమంది వస్తున్నారు. ఇన్ని జెండాలు, ఇన్ని పార్టీల ఏకమవుతున్నాయి. కుట్రలు, కుంతంత్రాలు చేస్తున్నాయి.. ప్రత్యేకహోదా ఇవ్వని పార్టీ, హోదాలను అడ్డుకున్న మరో పార్టీ అంతా చంద్రబాబు పక్షమే. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రం ముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి' అని సీఎం జగన్ పేర్కొన్నారు. పేదల వ్యతిరేకులు, పెత్తందార్లకు ఓడించేందుకు మీరంతా సిద్ధమా అని పిలుపునిచ్చారు. 175కి 175 అసెంబ్లీ సీట్లు గెలవడమే మన టార్గెట్. 25కి 25కి ఎంపీ సీట్లు గెలవడమే మన టార్గె÷ట్ డబుల్‌సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధం. ఎవరి వల్ల మీకు మంచి జరిగిందో ఆలోచించి నిర్ణయం తీసుకోండి' అని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. పేదల వ్యతిరేకులు, పెత్తందార్లకు ఓడించేందుకు మీరంతా సిద్ధమా?.అంటూ.. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా? చంద్రబాబు ఒక్క రూపాయి అయినా మీ ఖాతాల్లో వేశారా?. వార్డు, సచివాలయాలు చూస్తే గుర్తొచ్చేది.. మీ జగన్. రైతు భరోసా కేంద్రాలు చూస్తే గుర్తొచ్చేది.. మీ జగన్. ప్రభుత్వ బడులను చూస్తే గుర్తొచ్చేది.. మీ జగన్. విలేజ్ క్లినిక్‌లను చూస్తే గుర్తొచ్చేది.. మీ జగన్. వాలంటీర్ వ్యవస్థను తెచ్చింది ఎవరంటే.. మీ జగన్. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చింది ఎవరంటే మీ జగన్.. ఒక్క ఓటుపై ఐదేళ్ల భవిష్యత్ ఆధారపడి ఉంది. మే 13న జరగబోయే ఎన్నికల్లో మనందరి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి' సీఎం జగన్ కోరారు. పేదలు, అక్క చెల్లెమ్మలు, అవ్వాతాతలను రక్షించేందుకు సిద్ధమా?. రూ.3వేల పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. రైతు భరోసాకు రైతన్నలకు అండగా నిలబడ్డాం. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశాం. 130 సార్లు బటన్ నొక్కి సంక్షేమం అందించాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. 2014లో రైతు రుణమాఫి చేస్తా అన్నాడు.. చేశాడా?. డ్వాక్రా రుణమాఫి అన్నాడు.. ఒక్క రూపాయి అయినా చేశాడా?. ఆడబిడ్డ పుడితే 25 వేలు డిపాజిట్ చేస్తా అన్నాడు.. చేశాడా?. ఇంటింటికి ఉద్యోగం, నిరుద్యోగభతి ఇస్తా అన్నాడు.. ఇచ్చాడా?. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు పేరు చెబితే ఒక్క స్కీమ్ కూడా గుర్తురాదు' అని సీఎం జగన్ మండిపడ్డారు. ఒకటో తేదీన సూర్యుడు ఉదయించముందే వాలంటీర్లు వచ్చి పెన్షన్లు అందించేవారు. అవ్వాతాతలు పడుతున్న అగచాట్లు చూస్తుంటే చంద్రబాబు మనిషా, శాడిస్టా అనిపిస్తుంది. ఇలాంటికి వ్యక్తికి ఓటు వేయడం ధర్మమేనా?. పథకం ప్రకారం ఈసీకి తన మనిషి నిమ్మగడ్డతో లేఖ రాయించి వాలంటీర్ల వ్యవస్థను అడ్డుకున్నారు. జగన్ వస్తేనే మళ్లీ వాలంటీర్లు వస్తారు.. ప్రతి పథకం మీ ఇంటికే వస్తుంది. చంద్రబాబు అనే చంద్రముఖిని పె÷-టటెలో బిగించి మన రక్తం తాగకుండా జాగ్రత్తపడాల్సిన సమయం వచ్చిందని సీఎం జగన్ చెప్పారు.

## వివేకా హత్యపై షర్మిల ప్రశ్నలకు సమాధానమేదీ

### వైఎస్ రక్తమే ఉంటే అవినాశ్ రెడ్డికి సీటు ఎందుకిచ్చినట్లు టిడిపి నేత బిటెక్ రవి సూటి ప్రశ్న

కడప,ఏప్రిల్3 :

వైఎస్ వివేకానంద రెడ్డి హత్యపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన ఆరోపణల్లో నిజం ఉందని టీడీపీ నేత బీటెక్ రవి అన్నారు. వివేకాను చంపితే ఎవరికి లాభం, దాని వెనుక మోటివ్ ఏంటి అని సజ్జల రామకృష్ణారెడ్డి అడుగుతున్నారు. ఆ మోటివ్ ఏంటో ఇడుపులపాయలో షర్మిల స్వయంగా చెప్పారని బీటెక్ రవి గుర్తుచేశారు.



వివేకా హత్యపై జగనన్న తన సొంత మీడియా సాక్షిలో దుష్ప్రచారం చేశారని షర్మిల ఆరోపించినట్లు చెప్పారు.సీఎం జగన్ ప్రతిసారి సీట్ల కేటాయింపుల దగ్గర నుంచి మేనిఫెస్టో విడుదల వరకు తన తండ్రి వైఎస్సార్ సమాధి దగ్గర నుంచే కార్యక్రమం మొదలు పెడతా అంటారని.. నీలో వైఎస్సార్ రక్తమే అయితే అవినాష్ రెడ్డికి మళ్లీ టికెట్ ఎందుకిచ్చారని బీటెక్ రవి ప్రశ్నించారు. చిన్నాన్న వివేకా హత్య గురించి వైెస్ షర్మిల కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో కడప ఎంపీగా పోటీ చేయాలని చిన్నాన్న వివేకా తనపై ఒత్తిడి తెచ్చారని, రెండు గంటలపాటు అడిగారని షర్మిల మంగళవారం నాడు సంచలన విషయాలు వెల్లడించారు. అయితే అప్పుడు చిన్నాన్న తనతో ఎందుకలా చెప్పారో, కడప ఎంపీగా తనను పోటీ చేయాలని కోరడంపై తరువాత అర్థమైందన్నారు. వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సిగ్గు, శరం ఉంటే కడప పార్లమెంట్ నుంచి ఆయన స్వచ్ఛందంగా తప్పుకోవాలి అని డిమాండ్ చేశారు. వైఎస్సార్ అభిమానులు హత్యా రాజకీయాల వైపు ఉంటారో, తనవైపు ఉంటారో నిర్ణయించుకోవాలని షర్మిల చెప్పిన మాటల్ని బీటెక్ రవి ప్రస్తావించారు. రక్తపు మరకల పునాదుల మధ్య జీవం పోసుకున్న పార్టీ వైసీపీ అని, వివేకా హత్య కేసు హంతకులు జగన్ చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. వైఎస్ విజయమ్మ ఎవరి వైపు ఉంటారో కడప ప్రజలకు చెప్పాలని బీటెక్ రవి డిమాండ్ చేశారు. కొడుకు జగన్, కోడలు భారతి చెప్పినట్లు విని అవినాష్ రెడ్డికి మద్దతు తెలుపుతారా, లేక కూతురు షర్మిలకు అండగా నిలవనున్నారో పులివెందుల ప్రజలకు విజయమ్మ చెప్పాలన్నారు.

### కేమేట్ సైన్స్ కంపెనీప్రతినిధులతో

# తుమ్మల భేటీ

మొదటిపేజీ తరువాయి..

మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సాగులో పురుగు మందులు విధానాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు. సంప్రదాయ పద్ధలకు భిన్నంగా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు పనులు చేపడితే ఎరువులు, పురుగుల మందుల వ్యయం తప్పి సాగు లాభదాయక మవుతుందని వివరించారు. అనంతరం పునరుత్పాదక వ్యవసాయంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

నామినేషన్ వేశారు. అలాగే తిరువనంతపురం నుంచి కాంగ్రెస్ ప్రస్తుత ఎంపీ శశిథరూర్ కూడా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ తిరిగి ఇదే నియోజవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. నామినేషన్ సందర్భంగా ఆయన సోదరి, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. వయనాడ్ నుంచి సీపీఐ అభ్యర్థిగా అన్నే రాజా,



బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. అంతకుముందు వయనడా÷-÷-లో రాహుల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగేంత వరకు తాను, 'ఇండియా' కూటమి సభ్యులంతా అవిశ్రాంత పోరాటం సాగిస్తామని రాహుల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. భరతమాత వాణిని అణిచివేసే విద్వేష, అవినీతి, అన్యాయ శక్తులపై జరుపుతున్న పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. నామినేషన్ వేయడానికి ముందు వయనాడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిపే పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజ్యాంగంపై దాడి జరుపుతున్న శక్తులెవరో ప్రజలందరికీ తెలుసునని బీజేపీపై విమర్శలు గుప్పించారు. హ్యూమన్-యానిమల్ కాన్‌ఫ్లిక్ట్‌తో సహా వయనాడ్ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వయనాడ్ సమస్యలను ఇప్పటికే దేశం, ప్రపంచం దృష్టికి తెచ్చానని అన్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని, సీఎంకు లేఖలు సైతం రాశానని చెప్పారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ సమస్య అక్కడ్నించి ముందుకు కదలలేదన్నారు. అటు ఢిల్లీ, ఇటు కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడితే అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కారమవుతాయని సూచించారు.

## రాజకీయ దుమారం రేపుతున్న పెన్షన్ల పంపిణీ

### చంద్రబాబు తీరువల్లే ఈ దురవస్థ ఏర్పడింది
### వలంటీర్లపై ఇసికి ఫిర్యాదు చేయడంతోనే సమస్య
### మండిపడ్డ మాజీమంత్రి పేర్ని నాని

అమరావతి,ఏప్రిల్3 :

ఏపీలో ఇంటింటికీ పెన్షన్ పంపిణీ రద్దు అంశం రద్దు రాజకీయ దుమారం రేపుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా వాలంటీర్ల ద్వారా పెన్షన్, ఇతర ప్రభుత్వ పథకాల పంపిణీ రద్దు చేయాలంటూ విపక్షాలు చేసిన ఫిర్యాదు మేరకు ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. పెన్షన్ పంపిణీ కోసం ప్రత్యామ్నాయాలు వాడుకోవాలన్న ఈసీ సూచనతో ప్రభుత్వం సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ ప్రారంభించింది. అయితే, చాలా చోట్ల పెన్షన్ పంపిణీలో జాప్యం అవుతుండటంతో వృద్దులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు మీద మాజీ



మంత్రి పేర్ని నాని ఘాటైన విమర్శలు చేశారు. చంద్రబాబుకు పేదల మీద ప్రేమ ఇప్పుడొచ్చిందా అని ప్రశ్నించారు. వృద్దులు, వికలాంగులకు పెన్షన్ అందకుండా అడ్డుకున్న చంద్రబాబు ఇప్పుడు సచివాలయ సిబ్బందిని వాడుకొమ్మని ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాడని, ఒకప్పుడు సచివాలయ ఉద్యోగాలు అసలు ప్రభుత్వ ఉద్యోగాలే కాదన్న చంద్రబాబు ఇప్పుడు పెన్షన్ పంపిణీ కోసం వారిని వాడుకొమ్మని ఎలా చెబుతారని ప్రశ్నించారు. వాలంటీర్ వ్యవస్థ నోరు పారేసుకున్న చంద్రబాబు ఇప్పుడు వాలంటీర్ వ్యవస్థను అడ్డుకోవద్దని ఈసీకి లేఖ ఎలా రాస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో ఎన్నికలకు పసుపు కుంకుమ డబ్బులు పంచుతుంటే తాము అడ్డుకోలేదని, జన్మ భూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు డబ్బులు పంచినా కూడా అడ్డుకోలేదని అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పెన్షన్లపై దొంగ నాటకాలు ఆడుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు పేదలపై ప్రేమ ఇప్పుడొచ్చిందా అని మండిపడ్డారు. గతంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టారని విమర్శించారు.

బాబు ఏనాడు సచివాలయం గుమ్మం తొక్కలేదని దుయ్యబట్టారు. ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు ఇచ్చిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని కొనియాడారు. 2019 ఎన్నికల సమయంలో రైతుకు జన్మభూమి కమిటీ ద్వారా డబ్బులు పంచుతున్నా తాము అడ్డుకోలేదన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు పంచుకున్నారని ప్రస్తావించారు. పసుపు కుంకుమ పేరుతో డబ్బులు వేసినా ఆపాలని తాము ఈసీకి ఫిర్యాదు చేయలేదని చెప్పారు. ఇప్పుడు ఈసీ దగ్గర పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. తాము ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఇన్నాళ్లు ఆరోపించారని.. ఇప్పుడు లక్షా 60 వేల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని వాళ్లే చెబుతున్నారని అన్నారు. మరి ఈ సచివాలయ ఉద్యోగులంతా ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్న పాపపు నోళ్లతోనే లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పాల్సి వచ్చిందని పేర్కొన్నారు.వైఎస్ జగన్ సీఎం అయ్యాక 2 లక్షల మందికి పైగా ఉద్యోగాలిచ్చారని పేర్ని నాని తెలిపారు. జగన్ ప్రభుత్వంలోనే యువతకు లంచాలు లేకుండా ఉద్యోగాలు వచ్చాయన్నారు. చంద్రబాబు సిగ్గు లేకుండా జగన్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల పరిపాలన చూసి ఓటేస్తారా లేక చివరి 2 నెలలు పెన్షన్లు ఎవరిచ్చారో చూసి ఓటేస్తారా అని మండిపడ్డారు.

## సేఫ్టీ మేనేజ్మెంట్ పై అవగాహన సదస్సు




మందమర్రి , ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి) :

మందమర్రి కేకే 2 బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్ లో బుధవారం రక్షణ, ఆరోగ్యం సేఫ్టీ సిస్టం గురించి ఒక రోజు సదస్సు నిర్వహిం చ డం జరిగింది. ఈ కార్యక్రమం జిఎం సేఫ్టీ (కార్పొరేట్) కే. గురు వయ్య ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా జిఎం ఏ. మనోహర్ అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది. రక్షణ, ఆరోగ్యంపై అన్ని గనులకు వెళ్లి ఉద్యోగు లకు వివరిస్తూ అవగాహన కల్పిస్తూ చెక్ లిస్ట్ ప్రకారం ఆడిట్ చేయాలని జిఎం సేఫ్టీ (కార్పొరేట్) కే. గురువయ్య, మందమర్రి ఏరియా జిఎం ఏ. మనోహర్, శ్రీరాంపూర్ ఏరియా జిఎం బి. సంజీవ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా జిఎం డి. రవి ప్రసాద్, బెల్లంపల్లి రీజియన్ ఏజిఎం (సేఫ్టీ) కే. రఘు కుమార్ లు చర్చించి అధికారులకు తెలియజేశారు. అలాగే రక్షణ, ఆరోగ్యం పై ఎస్పిసి ఎస్ఓఎం విజయ్ కుమార్ సేఫ్టీ రేటింగ్ గురించి డీజిఎం (కార్పొరేట్) శేషుబాబు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ంలో మూడు ఏరియాలకు సంబంధిం చిన ఎస్ఓ టు జిఎం లు, ఫైనాన్స్ అధికారులు, సేఫ్టీ అధికారులు, ఎన్వి రాన్మెంట్ అధికారు లు, ఈఎం అధికారులు, పర్సనల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం



నేరడిగొండ ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి )

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమని తెలంగాణ లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జాదవ్ బలిరాం అన్నారు, బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలో సామాజిక సేవకు డు సబ్లె సంతోష్ సింగ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా మండలంలోని ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భ ంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజల దహర్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన సాబ్లే సంతోష్ సింగ్ ను అభినందిస్తున్నట్లు చెప్పారు, సమాజ సేవ లో ఎల్లప్పుడూ ముందుంటారని ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మండలానికి వచ్చే వారి దాహర్తిని తీర్చడం అభినందనీయం ఇటు వంటి సేవలు మానవాళికి అందడం పూర్వజన్మ సుకృతంగా అభినందించారు.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారణ కోసం భారత్ సైకిల్ యాత్ర

నేరడిగొండ ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి)





సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు గల కారణాలను స్థిరమైన ప్రత్య మ్నయా లను సూచించాలని, ఒకేసారి ఉపయోగించే ప్లాస్టిక్ ఆరో గ్యానికి ఎంత ప్రమా దకరమో ప్రజలకు వివరిం చేందుకు భారత్ సైకిల్ యాత్రను ప్రారంభించామని నేటికీ ఎనిమిది వేల కిలోమీటర్లు పూర్తి చేసుకు న్నాను అని రాజస్థాన్ యువకుడు జైహింద్ 29 బుధవారం సైకిల్ యాత్ర చేస్తూ నేరడిగొండకు చేరుకున్న సందర్భంగా అన్నారు, నేడు తెలం గాణ పచ్చ దనం పెంపునకు ఎంతగా ప్రాధాన్యతను ఇస్తున్నారో నిత్య జీవి తంలో ప్లాస్టిక్ వాడకాన్ని కూడా వీలైనంతగా తగ్గించాలని విజ్ఞప్తి చేశారు, సింగి ల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, అవగాహన లేకుండా విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలతో మన పరిసరాలు, గాలి, నీరు కలుషితం అవుతున్నాయని పేర్కొన్నారు,భవిష్యత్ తరాలకు నివాసయో గ్యమైన పరిసరాలను అందించటం మన అందరి బాధ్యత అని ఆయన తెలి పారు, ప్రభుత్వ ప్రయత్నాలకు తోడు, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియో గం తగ్గింపును విధిగా చేపట్టాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు,అన్ని ప్రభుత్వ కార్యాలయల లో , వీలైనంతగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు నిర్ణయించలన్నారు, ప్లాస్టిక్ బాటిల్స్ బదులుగా గ్లాస్ బాటిల్స్ లేదంటే స్టీల్ వస్తువుల వాడకాన్ని పెంచాలని సూచించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి) :

కల్వకుర్తిమండల పరిధిలోని మార్చల గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కల్వకుర్తి రమేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి అనంతరం వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు వారి వెంట మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్, లింగం, గౌస్దిన్, కిషోర్, రవి గౌడ్, శ్రీకాంత్, శ్రీను, బాల్రాజ్, రమేష్ ,కేశవులు, శ్రీశైలం, ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ నియామకం

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 03, (ప్రజా జ్యోతి):

జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ పట్టణంలోభారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ, వివిధ మోర్చాల కమిటీ నియామకాలను బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శు లుగా కట్ట ఈశ్వర చారి, మాసు సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా వైద్య శ్రీనివాస్, ముద్దసాని శ్రీనివాస్, వీరమల్ల రాజయ్య, పట్టణ కార్యదర్శు లుగా జీడి ప్రభాకర్, పాకాల ప్రభాకర్ ను నియమించడం జరిగింది. బీజేవైఎం పట్టణ అధ్యక్షులుగా కూన్సూత్ సంతోష్ రామ్, బిజెపి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా బంగారు ప్రసాద్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగా పాకాల శ్రీలత, కిషన్ మోర్చా పట్టణ అధ్యక్షులుగా గజ్జల వెంకన్నను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన బిజెపి పట్టణ కమిటీ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ కోసం కష్టపడతామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో బిజెపి కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు ఆరుముళ్ళ పోషం, సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్, ఠాగూర్ దన్ సింగ్, దండు రాజేందర్, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు వేముల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉపాధి పనులను తనిఖీ చేసిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి

### -ప్రథమ చికిత్స బాక్స్ ఏర్పాటు చేయవలెను

మానవపాడు, (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03.



జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని.. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగ్ రావు, పల్లెపాడు, నారాయణపురం, చెన్నిపాడు గ్రామాలలో ఉపాధి హామీ పనులను బుధవారం తనిఖీ చేసి సంబంధిత కూలీలందరూ కూడా ఉదయం 6 గంటల నుంచి 11: 30 గంటల వరకు మరియు సాయంత్రం వేళ నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు పనులలో పాల్గొనవలసిందిగా సూచిస్తూ.. మరియు గ్రామ పంచాయతీ నుంచి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయుటకు మరియు పని ప్రదే శంలో నీడను, ఓ ఆర్ ఎస్ పాకెట్లు, పదకొండు గంటలలోపు లోపలికి వెళ్ళు ఏర్పాటు చేయుటకు ప్రథమ చికిత్స సంబంధించిన బాక్స్ ను ఏర్పా టు చేయవలసిందిగా ఆదే శిస్తూ, ఉపాధి కూలీల ందరూ కూడా పెద్ద ఎత్తున పనులలో రాబోయే అరవై రోజుల్లో వారి యొక్క జాబ్ కార్డు ద్వారా కుటుంబానికి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున పని చేస్తూ వంద రోజులు పూర్తి చేస్తూ అందుకు సంబంధించి రోజుకు గరిష్ఠ వేతనమైన రూ 300 రూపాయల వరకు లభించేటట్లు పనులను మార్కింగ్ చేసుకొని పనిచేసి రాబోయే రెండు నెలల వరకు గరిష్టంగా ఒక జాబ్ కార్డు కుటుంబానికి రూ 30 వేల రూపాయల వరకు ఆదాయాన్ని పొందేట ట్లుగా పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచిం చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఏపీవో విజ య శం కర్, ఏపిఎం భీమన్న, టెక్నికల్ అసిస్టె ంట్లు చెన్నకేశవులు, మాధవయ్య, రమేష్, ఐకెపి సీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సిఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం

### తిరిగి బాధితుడికి అప్పగించిన హుస్నాబాద్ ఎస్ఐ మహేష్

హుస్నాబాద్, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సిఈఐఆర్ టెక్నాల జీతో సహాయంతో ఫోన్ స్వాధీనం చేసుకొని బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో తిరిగి బాధి తుడికి హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ అప్పగిం చారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ దొంతరవేణి రాజ్ కుమా ర్ హుస్నాబాద్ మార్కెట్ లో వివో మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. మొబైల్ పోయిన వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేంద్ర ప్రభు త్వం నూతనంగా తీసుకువచ్చిన సిఇఐఆర్ వెబ్సై ట్ లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగింది. ఫోన్స్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవ డంతో ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తుల వద్ద నుండి ఫోన్స్ స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేయడం జరిగింది. ఎవరైతే ఫోన్ పోగొట్టు కుంటే, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన సెంట్రల్ ఎక్విప్మెం ట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ లో పూర్తి వివరా లు నమోదు చేసి పోగొ ట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుం దని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించా రు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.




## ఈవీఎం మిషన్ల మొదటి విడుత ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :

లోక్ సభ ఎన్నికలు 2024 ఈవీఎం మిషన్ల మొదటి విడుత ర్యాండ మైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి పేర్కొన్నారు.లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈవీఎం మీషన్ల రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి నేతృత్వంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు రెవె న్యూ అదికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు ఈవిఎం మిషన్ల లో బాలెట్ యునిట్స్ 1439, కంట్రోల్ యునిట్స్ 1439, వివి ప్యాట్ 1611 మిషన్ల ను నియోజ కవర్గ ఎఆర్ఓ లకు అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఎఆర్ఓ రామ్మూర్తి, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి కె. లింగమూర్తి, బిజేపీ పార్టీ ప్రతినిధి కళ్యాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు

## మాదిగల మద్దతు బీఆర్ఎస్ కే

**మాదిగలకు విస్మరించిన కాంగ్రెస్ కు ఓటెయ్యం**

**కడియం శ్రీహరి మాదిగ ఉపకులమని చెప్పుకోవడం సిగ్గుచేటు**

**వరంగల్ కడియం కావ్యకు మాదిగలు ఓటెయ్యద్దు**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దబ్బెట శ్రీనివాస్**



సిద్దిపేట , ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి) :

మాదిగ సామాజిక అభివృద్ధికి కృషి చేసిన బీ ఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని, ఎంపీ ఎన్నికల్లో తామంతా బీఆర్ఎస్ కే ఓటు వేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దబ్బెట శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిద్దిపే ట అర్బన్ మీడి యా పాయింట్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. మాదిగలకు పెద్దపీట వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాది గలకు ఒక ఎంపీ సీటు కూడా కేటాయిం చక పోవడం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించిన కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరడం సరికాదన్నారు. తెలం గాణలో ఉన్న మూడు ఎస్సీ రిజర్వుడ్ స్థానాలలో ఒక్క మాదిగకు కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు మాల అని చెప్పుకున్న కడియం శ్రీహరి నేడు తనది మాదిగ ఉపకు లమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రమే మాదిగలకు సరైన అవకాశాలు కల్పించిందని, మాదిగ సామాజిక అభివృద్ధి కి కృషి చేసిందన్నారు. ఇక ముందు కూడా తమను ఆదుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే నని స్పష్టం చేశారు. బీఅర్ఎస్ ఇప్పటికే మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఎంపీ టికెట్ కేటాయించిందని, అదే కాకుండా వరంగల్ లో కూడా మాదిగ సామా జిక వర్గానికి కేటాయిస్తుందనే నమ్మకం తమకు ఉందన్నారు. మాదిగ ఉప కులం అని చెప్పుకునే కడియం శ్రీహరి కూతురైన కావ్యకు మాదిగలు ఎవరు కూడా ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. కడియం కావ్య ఒక ముస్లింను పెళ్లి చేసుకుం దని, తను ఎలా మాదిగ అవుతుందని ప్రశ్నిం చారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మాదిగ లందరూ మాదిగలకు ప్రాధాన్యత కల్పించిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగి రాజు, పుల్లూరు మహేందర్, పెండెల సంతోష్, రాజేందర్, ప్రశాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లోనే సదరం క్యాంపు ఏర్పాటు చేయాలి

మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్

హుస్నాబాద్, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):



హుస్నాబాద్లోనే సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని మండల ముదిరా జ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ వికలా ంగులను గుర్తుంచి పెన్షన్లు మం జూరి చేయడం కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసే సదరం క్యాంపు జిల్లా కేంద్రం సిద్దిపేటలో ఉండ డం వలన అక్కడ ఎవ రు పట్టిం చుకోకపోవడంతో వికలాంగులు పలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు.అంతేకాకుండా చాలా మంది చెవిటి, కాళ్ళు, చేయి లు విరిగినవారు, పక్షవాతం వచ్చినవారు, తలకు దెబ్బ తగిలి అవయ వాలు పనిచేయని వారు, చేతి వేల్లు సరిగా లేక కూలి పనిచేయలేక, బోధకాలు ఉన్నవారు ఇలా అనేక కారణాలతో ఉన్నవారు సదరం సర్టిఫికెట్ లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ మందు, గోలీలకు డబ్బు లు లేక అనేక అవస్థలు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారు అని తెలిపా రు. అలాంటి వారికి హుస్నాబాద్ శాశనసభ్యులు, మంత్రి పొన్నం ప్రభా కర్ స్పందించి హుస్నాబాద్ లో సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని కోరారు.

## బిఆర్ఎస్లో చేరిన పోరెడ్డిపల్లి గ్రామ నాయకులు



హుస్నాబాద్, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కొహెడ మండలం పోరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సుంచు రంజిత్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ కార్యకర్తల సమక్షంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ శాసన సభ్యులు వోడితల సతీష్ కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గుగులోతు శుక్రు, సీనియర్ నాయకులు షేక్ అలీ, ఆసర్ల ఎల్లయ్య, మంద రాజారాం, సంచురాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ కూల్ వాటర్ ను అందజేస్తున్న మారుతి ఏజెన్సీ మేనేజ్మెంట్ గురు కృష్ణయ్య



మానవపాడు, (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03

జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని శ్రీ మారుతి ట్రేడర్స్ కూల్ డ్రింక్ షాప్ ఏజెన్సీ మేనేజ్మెంట్ నిర్వాహకుడు కొర్విపాడు గురు



కృష్ణయ్య సహకారంతో, బుధవారం శ్రీశైలం కు పాదయాత్రలో వెళ్లే భక్తులకు మజ్జిగ మరియు కూల్ వాటర్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మల్లన్న భక్తుల పాదయాత్ర కొనసాగుతుంది. కర్ణాటక,మరియు మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు తమ వంతు సహాయంగా గురు కృష్ణయ్య 1200 మంది కి శ్రీశైలం వెళ్లే భక్తులకు మజ్జిగ, కూల్ వాటర్ ను అందజేసి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. మానవత్వం చూపించడంలోనే సరైన ఆనందం ఉందని ఆయన అన్నారు. కర్ణాటక కు చెందిన కొందరు భక్తులు కర్రల పాదాలపై నడిచే వెళ్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత




ప్రజాజ్యోతి ఏప్రిల్ 03(చెన్నూరు)

రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న రెండు ట్రాక్టర్లను చెన్నూరు మైనింగ్ ఎస్ఆర్వోలు చాకచక్యంగా పట్టుకున్నారు. గత కొద్దిరోజులుగా అధికారపార్టీకి చెందిన ఓ బడా నాయకుడు శివలి ంగపూర్ గ్రామ సమీపంలోని సిమెంట్ ఇటుకల తయారీ పరిశ్రమకు సమీపంలోని బతుకమ్మ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాటు వేసి పట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం అక్రమంగా ఇసుక రావణా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకో వాలనే ఆదేశాలు జారీ చేసినప్పటికీ అదే పార్టీకి చెందిన నాయకులు ఇలాంటి అక్రమాలకు పాల్పడడం సమంజసం కాదని, అనుమతులు లేని ఇసుక రవాణా చేపడితే ఎంతవరైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. అనంతరం పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## మల్లన్న ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్**



కల్వకుర్తి రూరల్ ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతి )

చిక్కొండ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని జిల్లెల్ల గ్రామంలో మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భరత ప్రసాద్ పాల్గొన్నారు. స్వామివారిని



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వైభవంగా కొనసాగిన మల్లన్న కళ్యాణానికి భక్తులు భారీగా చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు జిల్లెల్ల సర్పంచి ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచి పాండు గౌడ్, రమేష్, నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటెష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతి బ్యూరో )

హన్వాడ మండల కేంద్రానికి చెందిన ముడా మాజీ డైరెక్టర్ కోండా బాలయ్య కుమారుడు వేంకటెష్ పార్థివ దేహానికి బుధ వారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాళులర్పించారు. బాలయ్య కుటుంబ సభ్యులని ఓదార్చారు.తామంతా అండగా ఉంటామంటూ వారికి మాజీ మంత్రి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట ఎంపీపీ బాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, సీనియర్ నాయకులు రమణ రెడ్డి, కొండా లక్ష్మయ్య, వడ్ల శేఖర్, కృష్ణయ్య గౌడ్, చెన్నయ్య, జంబులయ్యలు ఉన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన శ్రీనివాస్



అలంపూర్ డివిజన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 03 :

జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం షేక్ పల్లె గ్రామానికి చెందిన,గద్వాల్ రాముడు వయసు (75 సం") అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు,బుధవారం గద్వాల్ రాములు కుటుంబ సభ్యులను ఎర్రవల్లి మండలం ఎంపీటీసీ,నీలి లక్ష్మీ శ్రీనివాసులు పరామర్శించి, గద్వాల్ రాముడు కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు.ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యువరాజ్.శ్రీనివాస్ రెడ్డి పుల్లారెడ్డి నారాయణ.తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**టి.వెంకటేశ్వరరావు రవాణా శాఖాధికారి**

గద్వాల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 03:



జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయని వడదె బ్బకు,గురి కాకుం డా గద్వాల్ కు వచ్చేవారు ఉదయం వచ్చి పనులు చేసుకుని వెళ్లాలని మధ్యాహ్నవేళలో బయటికి రాకూడదని తరచూ నీటిని, మరియు ఇళ్లలో పలుచని మజ్జిగ,నిమ్మరసం తయారు చేసుకొని తీసుకోవాలని గద్వాల జిల్లా రోడ్డు రవాణా శాఖ టి, వెంకటేశ్వరరావు తెలిపాడు.ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఈ క్రింది విధంగా తెలపడం అయినది.ఎండలో బయటకు వచ్చినచో తలకు టోపీ లేదా టవల్ చుట్టుకొని, కళ్ళకు సన్ గ్లాసెస్ పెట్టుకో వాలి.సాధ్యమైనంత వరకు తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరిం చాలని, మరియు దాహం వేయకపోయినా తరచూ నీళ్ళు త్రాగాలని,ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీళ్లు నిమ్మరసం కొబ్బరి నీళ్లు తాగడం మంచిదని,వడదెబ్బ తగిలిన వారికి తల తిరగడం వాంతులు చెమట పట్టకపోవడం,శరీర ఉష్ణోగ్రత పెరగడం,వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నీ సంప్రదించాలని తెలిపాడు.

## శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతి బ్యూరో )



వేసవి దృష్ట్యా విద్యార్థులకు సురక్షితమైన తాగు నీరు అందించేందుకు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలకు స్టీల్ వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ దేవరకద్ర బ్లాక్ ప్రేరక్ జగ్గప్ప తన చేతుల మీదుగా ఉపాధ్యాయులకు,విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జగ్గప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విద్యాభివృద్ధిని పెంచేందుకు ఇ. ఎస్.రామ్మూర్తి నేతృత్వంలో శిక్షణ ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఫౌండేషన్ చేయూత నివ్వడం అభినంద నీయ మని పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్ర శేఖర్ అన్నారు.

పాఠశాల హెచ్ ఎం జి.వెంకటేశ్వర్లుతో కలిసి శిక్షణ ఫౌండేషన్ బ్లాక్ ప్రేరక్ జగ్గప్పను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం జి.వెంకటేశ్వర్లు, ఉన్నత పాఠశాల ఇంచార్జీ హెచ్ ఎం అస్రఖాద్రి, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, బాసిద్ , ఎస్.కల్పన, విద్యా వాలంటీర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత ఎర్పాట్లు చేయాలి ఎస్పి హర్షవర్ధన్**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతి బ్యూరో )




పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం మహబూబ్ నగర్ నందు పార్లమెంట్ కాన్స్టిటెన్సీ నందు గల 7 ఎ/సి పోలిసు ఇంచార్జి అధికారులతో బుధవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ కాన్స్టిటెన్సీ పోలిసు నోడల్ ఆఫీసర్, ఎస్పీ హర్షవర్ధన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు మహబూబ్ నగర్ పార్లమెంట్ కాన్స్టిటెన్సీ పరిధిలోని పోలీస్ అధికారులు అందరు సమిష్టి కృషితో ముందుకెళ్లాలని, జిల్లా సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని, కాన్స్టిటెన్సీ సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం, నగదు, నియంత్రణ పై చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులు ప్రధానంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కాన్స్టిటెన్సీ నందు పటిష్ట నిఘా పెట్టడంతో పాటు, ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా పోలీస్ అధికారులు సమన్వ యంతో పనిచేసేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన నేరస్తులు, వివిధ సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ. ఎస్పీ రాములు, మహబూబ్ నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు డిసి ఆర్బి డిఎస్పీ రమణ రెడ్డి, డి.టి.సి డిఎస్పీ నర్సిములు, నారాయణపేట డిఎస్పీ లింగయ్య నారాయణపేట డిసియార్బి డిఎస్పీ మహేష్, షాద్నగర్ డిఎస్పీ రంగస్వామి, పరిగి డిఎస్పీ కరుణాసాగర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## కురువ యాదవులను ఆదుకొంటాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతిబ్యూరో )



నాడు శ్రీకృష్ణుడు ధర్మం వైపు నిలబడి అధర్మాన్ని ఓడించాడని, అసెంబ్లీ ఎన్నికల్లో అధర్మాన్ని ఓడించడానికి, ధర్మాన్ని గెలిపించడానికి యాదవులు ధర్మం వైపు నిలిచి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియే షన్ బిల్డింగ్ లో బుధ వారం కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షుతన, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్న ఆధ్వర్యంలో జరిగిన యాదవ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం యాదవుల బాగుకోసం ఆలోచించలేదు, కేవలం యాదవుల ఓట్ల కోసం ఆలోచించి, మనలను ఆగం చేసిండు కేసిఆర్ అని ఆయన మండిపడ్డారు. గతంలో గొర్రెల కోసం కట్టిన డిడిలను ముఖ్యమంత్రి ని ఒప్పించి మీకు ఇప్పించే ప్రయత్నం చేశామని, రెండు మూడు రోజుల్లో మీకు బ్యాంకు ఖాతా లో డబ్బులు జమ అవుతాయని బ్యాంకు అధికారులు మీ ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించి మీమీ ఖాతా లలో డబ్బు జమ చేయడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ ఎం పి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, సురేందర్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, యాదవ సంఘం సభ్యులు రాములు యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, గోవింద్ యాదవ్, యాదయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, బాలమణి, పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్యశిబిరం

**పెద్ద ఎత్తున చికిత్స కోసం వచ్చిన ప్రజలు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి) :



నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని లయన్స్ క్లబ్ సేవా భవనం నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో నిర్వహిం చిన తొమ్మిదవ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. సర్వేంద్రియానం నయనం ప్రధాన.. చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ నుంచి కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు 350 మందికి మక్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా దక్కిందని అధ్యక్షుడు అంబాదాస్ రావు తెలిపారు. బుధ వారం నిర్వహిం చిన శిబిరంలో 120 మందికి పైగా కంటి పరీక్ష లు నిర్వహించగా 40 మందికి కంటి పొరల సమస్యలు ఉన్నట్టుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహ నంలో తరలించామని అన్నారు. ఈ కార్యక్ర మంలో సెక్రటరీ మఠం వాదిరాజ్ , కోశాధికారి అంజన్ ప్రసాద్ , రీజియన్ చైర్ పర్సన్ ఎస్ రమేష్ రావు, జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీ రాజ్, డివి చారి , లయన్ సత్యాం జ నేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**



వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ సూచించారు.ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని,ఎండలలో పనిచేయవద్దని ఆల్క హాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరిం చాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఓ.ఆర్.యస్. ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

## 6 నుండి పోలింగ్ సిబ్బందికి శిక్షణ

**- మూడు నియోజక వర్గాల్లో 4807 మందికి శిక్షణ మొదటి శిక్షణలో పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు**

మహబూబ్ నగర్ ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి బ్యూరో )

జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి ఈ నెల 6 నుండి 8 వరకు మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఆదేశానుసారం ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడిం గ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు మూడు కళాశాలల్లో శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేశారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో 2087 మందికి, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1376 మందికి, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 1344 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్ర మంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు, 2355 మంది ఓపీఓ లకు శిక్ష ణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణకు గాను 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎన్నికల శిక్షణకు వచ్చే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన ఫారం-12 దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తుతో పాటు నియామకం ఆర్డర్ కాపీ మరియు ఎపిక్ కార్డు జతపర్చాలని సూచించారు.

## బీజేపీలో బీసీలను పొమ్మనలేక పొగపెట్టి పంపుతున్న డీకే అరుణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 3 ( ప్రజాజ్యోతి బ్యూరో ):



మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ పార్టీనీ నమ్ము కుని కొన్ని ఏండ్లుగా పార్టీకి సేవలు అందించి, పార్టీ విలువలకు కట్టుబడి ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులను పొమ్మనలేక పొగ పెడుతుంది అంటూ సోషల్ మీడియాలో మెసేజ్‌లు వైరల్ గా మారాయి. నిన్న బీసీ మోర్చా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ యాదవ్ రాజీనామా చేయగా అదే బాటలో నేడు జడ్చర్ల నియోజక వర్గం ఉరుకొండ మండల నివాసియైన బీజేపీ ఓబీసీ మోర్చా నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్ష పదవికి వా గుల్దాస్ నిరంజన్ గౌడ్ రాజీనామ చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడని చెప్పుకుని తిరిగే లక్ష్మారెడ్డి అనుచరుడైన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఊరుకొండ మండల కేంద్రంలో నిబంధనలు తుంగలో తొక్కి రియల్ వ్యాపారం చేస్తున్నాడని, అతడి ఆగడాలను వెలుగులోకి తేవడంతో మండ ల కేంద్రములో నడి రోడ్డుపై నిరంజన్ గౌడ్ మీద తన అనుచరగణం తో దాడి చేసి, చంపడానికి ప్రయత్నం చేసినా ఆ బీఆర్ఎస్ పార్టీ వ్యక్తులను పార్టీలో చేర్చుకొని వారికి మండల ఇన్చార్జ్ బాధ్యతలు ఇచ్చి ప్రతిరోజూ అవమానిస్తున్న మహబూబ్ నగర్ బీజేపీ పార్లమెంటరీ అభ్యర్థి డీకే అరుణ మనస్తత్వం నచ్చకపోవడం, పార్టీలో డికే అరుణ బీసీలకు చేస్తున్న అవమానాలు భరించలేక తన జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బుధ వారం ప్రజా జ్యోతి కి తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిఎంహెచ్ఓ

గద్వాల్( ప్రజాజ్యోతి )ఏప్రిల్03:



జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్, శశికళ బుధ వారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు మరియు జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బందికి గ్రామాలలో ఉన్న ప్రజలకు పట్టణ ప్రజలకు రోజురోజుకు ఎండ ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల ప్రజలకు వడదెబ్బ కొట్టే అవకాశం ఉన్నది,కాబట్టి వడదెబ్బకు గురికాకుండా గ్రామాలలో ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క సమాచారములు తెలుసు కొని ఆరోగ్య సలహాలు ఇస్తూ ప్రతి ఒక్కరికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా పంపిణీ చేయవలసిందిగా ఆదేశించారు.జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, వడదెబ్బకు గురికాకుండా అవసరమైన వారు మాత్రమే ఉదయం వచ్చి పనులు చేసుకుని వెళ్లాలని, మధ్యాహ్నవేళలో బయటికి రాకూడదని,తరచూ నీటిని మరియు ఇళ్లలో పలుచని మజ్జిగ,నిమ్మరసం తయారు చేసుకొని తీసుకోవాలని తెలిపారు.ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలుఎండలో బయటకు వచ్చినచో తలకు టోపీ లేదా టవల్ చుట్టుకొని,కళ్ళకు సన్ గ్లాసెస్ పెట్టుకోవాల ని. సాధ్యమైనంత వరకు తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరించాలని మరియు దాహం వేయకపోయినా తరచూ నీళ్ళు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీళ్లు నిమ్మరసం కొబ్బరి నీళ్లు తాగడం మంచిదని,వడదెబ్బ తగిలిన వారికి తల తిరగడం వాంతులు చెమట పట్టకపోవడం,శరీర ఉష్ణోగ్రత పెరగడం,వణుకు పుట్టడం, మగత నిద్రలేఖ కలవరింతలు ఉండడం,ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి కలిగి ఉండడం,వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులను సంప్రదించాలని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ తెలియజేశారు.

## మానవపాడులో కేంద్ర బలగాలతో కవాతు

**-ప్రజల్లో భయం పోగొట్టేందుకే కవాతు**

మానవపాడు, (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03



జోగులాంబ గద్వాల జిల్లా మానవ-పాడు మండల కేంద్రంలో, రానున్న లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఐటీబీటీ విభాగం ఆధ్వర్యంలో మానవపాడు, అమరవాయి గ్రామాల్లో బుధవారం కేంద్ర బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీబిటి ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ కైలాష్ రామ్, మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ మాట్లాడుతూ.. మండలంలో లోక్ సభ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు అధికారులకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాల పోలీసులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుని కూతురు సారి పంక్షన్‌లో ఎంపీ మాలోత్ కవిత



**కొత్తగూడ ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి:** కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామం లో కావటి సతీష్ /శైలజ గార్ల కూతురు హారిక నూతన వస్త్ర పూల పుష్పలంకరణ కార్యక్రమనికి హాజరై ఆశీర్వదించిన ఎంపీ మాలోత్ కవిత ఈ కార్యక్రమం లో ఒడిసిఎంస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు వేణు, వీరన్న, నాగేశ్వర్ రావు, సారంగం, అశోక్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నాగార్జున భౌతికకాయానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**కొత్తగూడ ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి:** ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ పనిచేస్తున్న నాగార్జున గుండెపోటుతో స్వర్గస్తులైనారు వారి స్వగృహం నర్సంపేటలో వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చే సానుభూతిని తెలిపి వారి అంతిమయాత్రకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ మహబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ రూప్సింగ్ కొత్తగూడ ఎంపీపీ బానోత్ విజయ, జెడ్పీటీసీ పులుసం పుష్పలత శ్రీనివాస్, కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ, బుర్కా పుష్పలత నరేందర్ కొత్తగూడ ఎంపీటీసీ, మల్లెల రణధీర్ కొత్తగూడ సర్పంచ్, ఓటాయి గ్రామపార్టీ అధ్యక్షుడు పెండ్యాల సారంగపాణి, ఏ రాజ్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ , తదితరులు నివాళులర్పించారు.

## పాఠశాల లో పారిశుద్ధ్యం తరగతి గదుల మరమ్మత్తులపై సమన్వయ సమావేశము




**సంగెం, ఏప్రిల్ 3,(ప్రజా జ్యోతి):** సంగెం మండల శాంతి సమాఖ్య భవనంలో ఎంఎస్ ఈసీ సమావేశం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, కన్వీనర్ల సమావేశం ఎం.ఎస్ అధ్యక్షురాలు కల్యాణి అధ్యక్షతన బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల యొక్క శానిటేషన్, పారిశుద్యం, తరగతి గదులు మరమ్మతులు, ఎలెక్ట్రిసిటీ లైటింగ్, తాగునీరు కు సంబందించిపనులు చేయుటకు అవగాహన కల్పించడం జరిగింది, వివో అధ్యక్షులలతో పాఠశాల ప్రధానోపాధ్యాయుల కమిటీలు పూర్తి చేసి, జాయింట్ అకౌంట్స్ గురువారం ఓపెన్ చేయాలని తెలిపారు, ఆరు రకాల సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ఎంపీ ఎలక్షన్స్ నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిడిఎల్‌డిఆర్‌డిఓ రేణుకా దేవి,డీపీఎం ద యాకర్, ఏఈపి ఆర్ రమేష్, కుమార్, ఎంఈఓ విజయ్ కుమార్, డిపిఎం భవాని, ఎంఎన్ ఓ నర్సింహ చారి, ఏపిఎం కిషన్, డి డబ్ల్యు ఓ ఆఫీస్ నుండి పావని, సెర్ప్ స్టాఫ్, వివో అధ్యక్షులు, అన్నీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**మహాముత్తారం,ఏప్రిల్ 3. ప్రజాజ్యోతి :** తెలంగాణ మోడల్ స్కూల్ లో చదువుకునేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్షను ఈనెల7న నిర్వహించడం జరుగుతుందని దొబ్బలపాడు మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజు ప్రకటనలో తెలిపారు . 2024-2025 విద్యాసంవత్సరానికి గాను మండల పరిధిలోని దొబ్బలపాడులో గల తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ లో 6వ తరగతి నుండి 10వ తరగతుల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్షను ఏప్రిల్ 7వ తేదీన నిర్వహించనున్నారు.6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు 7వ తరగతి నుండి 10వ తరగతి ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్ష రాసే విద్యార్థులు ఈనెల 1 నుండి తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ ని పొందవచ్చని తెలిపారు.వారికి కేటాయించిన కేంద్రంలో పరీక్షా రాయాలని సూచించారు. ప్రవేశ పరీక్ష సమయానికి గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.పరీక్ష హాల్ లోకి హాల్ టికెటుతో పాటు పరీక్ష ప్యాడు బాల్ పాయింట్ పెన్స్ వాటర్ బాటిలుకు మాత్రమే అనుమతి ఉందని పేర్కొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండలంలోని ది ఎల్కతుర్తి విశాల సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని పలు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ డి సి ఓ కార్యాలయం సీనియర్ ఇన్స్పెక్టర్ మనోహర్ రావు తో కలిసి ప్రారంభించారు . మండలంలోని దామెర, కేశవాపూర్, చింతలపల్లి, తిమ్మాపూర్, కోతుల నడుమ గ్రామాలలో కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ది ఎల్కతుర్తి విశాల సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఏఈఓ కల్యాణి,రోజా, సహకార సంఘం సీఈఓ తిరుపతి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**ఎంపీడీవో రవీందర్**



**సంగెం, ఏప్రిల్ 3,(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలని ఎంపీడీవో రవీందర్ కోరారు. మండలంలోని గవిచర్ల గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి అంబేద్కర్ గ్రామ సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించిన ఎంపీడీవో రవీందర్. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని. ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్లు లేకుండా శుభ్రపరచాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్ ను ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాకు లింకు చేసి తీసుకొని రావాలని, అన్నారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం తమ వెంట తీసుకునే రావాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2203, బి గ్రేడ్ రకానికి 2183 రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సుజాత, ఏఈఓ సాగర్, ఏపీఎం డి. కిషన్, పంచాయతీ కార్యదర్శి సోనా బోయిన కిరణ్, అధ్యక్షురాలు మీసా రాధిక, కమిటీ మెంబర్లు రజియా, వివో ఏ రావుల అంబిక, బి. శారద, టి. స్రవంతి, రైతులు, సీసీ లవ్ కుమార్, సిఏ రాజు, ఎండి. మహబూబా పాషా, కొంతం మహేష్, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




తొర్రూర్ ఎస్ఐ కూచిపూడి జగదీష్

**తొర్రూరు, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి ):** ప్రపంచీకరణ టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో అదే స్థాయిలో సైబర్ నేరాలు రోజుకు పెరిగిపోతున్నాయని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ బోలగాని. రాములు అధ్యక్షతన నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సుకు ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సెల్ ఫోన్ ఇంటర్నెట్ వాట్సాప్ లో అపరిచిత వ్యక్తులు పంపే లింకులకు రెస్పాండ్ కావద్దన్నారు. ఆన్లైన్లో ఉద్యోగాలు కల్పిస్తాం తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ డబ్బులు ఇస్తాం అంటూ చేసే మోసపూరిత ప్రకటనలకు దూరంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు బ్యాంకు ఆధార్ ఇతర సమాచారాలను అందించవద్దన్నారు. ముఖ్యంగా బ్యాంకు ఖాతాలో లావా దేవి లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్లైన్ మోసంలో నగదు కోల్పోతే 24 గంటల్లోపు ఫిర్యాదు చేస్తే తిరిగి డబ్బులు రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువత సెల్ ఫోను, ఇంటర్నెట్ వంటి వ్యాపకాలను పక్కనపెట్టి కేవలం చదువుకునే దృష్టి సారించాలన్నారు. టెక్నాలజీ చెడు కంటే మంచికి ఎక్కువగా ఉపయోగించుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ ఏవి రమణ, అధ్యాపకులు డాక్టర్ సునీల్ తోపాటు పోలీసు సిబ్బంది కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మరిపెడ మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా రియాజ్ పాష,**
**కార్యదర్శిగా వీరాంజి**



**మరిపెడ, ఏప్రిల్ 03, (ప్రజా జ్యోతి) :** మరిపెడ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీనియర్ జర్నలిస్టులు, ఎన్నికల అబ్జర్వర్లు శ్రీరంగం శ్రీనివాస్, గాడిపల్లి శ్రీశైలం తెలిపారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గంధసిరి ఉప్పలయ్య (సాక్షి), అధ్యక్షుడు మహ్మద్ రియాజ్ పాషా(స్పాట్ వాయిస్), ప్రధాన కార్యదర్శి రాంపెల్లి విరాంజి (ఎన్ టీవీ) ఉపాధ్యక్షులు బోడ నాగేందర్ (వార్త), మూడ్ శ్రీ కుమార్(నిజం), సహాయ కార్యదర్శులు ఎం. మహేందర్(స్వతంత్ర), షేక్ షానవాజ్(గౌతమ్), మాలోత్ తిరుపతి(సూర్య), ట్రెజరర్ మచ్చ రాజేష్(వెలుగు),ఆర్గనైజింగ్ సెక్రటరీ జిన్నా లచ్చయ్య(నవతెలంగాణ), సహాయ సెక్రెటరీ పోతుల గోవర్ధన్ (మన తెలంగాణ), కార్యవర్గ సభ్యులు ఎం సంజీవ(రాజ్ న్యూస్), బోడ శ్రీను (జ్యోతి), బోడపట్ల వెంకన్న(వాస్తవం), వీవీ నర్సింహా రెడ్డి(కేబుల్ టీవీ), బీఎస్ రాజు(కాకతీయ), కే సాయి కుమార్(పల్లెవాణి) కమిటీ గౌరవ సలహాదారులుగా శ్రీరంగం శ్రీనివాస్(ఈనాడు), గాడిపల్లి శ్రీశైలం(ఆంధ్రజ్యోతి), పి.వేణుగోపాల్ (సాక్షి రూరల్), షేక్ సత్తార్ పాషా( వరంగల్ వాయిస్), గంధసిరి రవి (ముద్ర), భర్తారపు వెంకట మల్లేషం(ప్రజాతంత్ర) ఎన్నికైనట్లు ఎన్నికల అబ్జర్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహ్మద్ రియాజ్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తానని, సమస్యల సాధనకు, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు షేక్ అక్తర్ పాష, వంకాయలపాటి తిరుమలరావు, ఐ రాజేష్, ఆర్ వెంకటేశ్వర్లు, ఉమేష్, మహిబాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రధానం



* కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్

* ఘనంగా దొడ్డి కొమురయ్య 97 వ జయంతి వేడుకలు

**లింగాల గణపురం, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** దొడ్డి కొమురయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రధాన కారణం అని కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్ అన్నారు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 97 వ జయంతి వేడుకలు కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి ఆధ్వర్యంలో లింగాల ఘనపురం మండల కేంద్రంలో బుధవారం దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం రావడానికి, భూమి, భుక్తి, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వం ప్రధాన కారణం అన్నారు. ఏడవ నిజాం రాజు మీర్ ఉస్మాన్‌ఖాన్ కాలంలో తెలంగాణ ప్రజలు దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కొన్నారన్నారు.నిజాం అండదండతో గ్రామాల్లో జాగీర్‌దారులు, భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, దేశ్‌పాండేలు, దొరలు పేట్రేగిపోయి ప్రజలను విపరీతంగా పీడించేవారని అలాంటి వారిలో ఒకడు విస్నూర్ దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి అని 60 గ్రామాలకు మకుటం లేని మహారాజు గా పాలించేవాడని అతని ఆగడాలకు హద్దు, పద్దు లేకుండా ఉండేదన్నారు. పరమ కిరాతకుడని అన్నారు. భువనగిరిలో 1944 ఆంధ్రమహాసభ (సంఘం) సమావేశం చైతన్యంతో కడివెండిలో గ్రామ సంఘం ఏర్పడిందని, ఊరి జనమంతా ఒక్కో ‘అణా’ చెల్లించి సంఘంలో చేరారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు చౌదరిపల్లి విజయభాస్కర్, కార్యదర్శి గవ్వల మల్లేశం, ఉపాధ్యక్షులు మల్గా శ్రీశైలం, చౌదరిపల్లి శేఖర్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు ద్రోహం చేస్తే సహించేదే లేదు

**జనాభా దామాషా ప్రకారం మాకు న్యాయం జరగాల్సిందే**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమం తో పాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ రాష్ట్రంలో మూడు పార్లమెంటు ఎస్సీ రిజర్వుడు ఉండగా అందులో ఏ ఒక్క స్థానం కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు టికెట్ ఇవ్వక పోవడం. రెడ్డి ఒక అహంకారమని అదే కాకుండా మాదిగలను అణచివేసే కుట్రలో భాగంగా మాదిగలపై చిన్నచూపు చూడడం దుర్మార్గమైన చర్యని ఈ రాష్ట్రంలో నడుస్తున్నది రెడ్లు మాలల పాలనని స్పష్టంగా అర్థమవుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు అత్యధికంగా జనాభా ఉన్న మాకు జనాభా దామాషా ప్రకారం మాకు పార్లమెంటు స్థానం ఒక సీటు కూడా కల్పించకపోవడం దుర్మార్గమైన చర్యని మేము ఖండిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు వస్తాయని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మాదిగలకు సరైన న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు తుడుచర్ల దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ, చింతకుంట్ల సదానందం, కొలువురు శ్రీకాంత్, టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారిదారులపై పిడి యాక్ట్ నమోదు చేస్తాము

* ఎస్ఐ మహేందర్ కుమార్



**మహాముత్తారం,ఏప్రిల్ 3. ప్రజాజ్యోతి:** నిమ్మగూడెం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నిమ్మగూడెం గ్రామానికి చెందిన కొందరు గుడుంబా తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి అధిక మొత్తంలో గుడుంబా తయారు చేస్తారన్న సమాచారం మేరకు ఎస్ఐ మహేందర్ కుమార్‌సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి బుధవారం దాడులు నిర్వహించారు.సుమారు 2700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 70 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి పలువురు పైన కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఎవరైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వారు చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారన్నారు.గుడుంబా తయారు చేసి సరఫరా చేసే వారిపై పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని ఎస్ ఐ మహేందర్ కుమార్ హెచ్చరించారు.

## వోదయ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎస్ఐ



**టేకుమట్ల ఏప్రిల్ 03 ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న జె. వ్యోమ్ నవోదయ స్కూల్ కి ఎంపికైన సందర్భంగా స్థానిక ఎస్సై ప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సీటు సాధించడమే కాకుండా, ఇటీవల విడుదలైన సైనిక్ ప్రవేశాలలో సైతం ఎంపికవ్వడం ఆ విద్యార్థి యొక్క పట్టుదలకి, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనం అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలరని ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులు చదవాలని అన్నారు. ఈ విద్యార్థి యొక్క విజయాలకు కారణమైనటువంటి శాంతినికేతన్ పాఠశాల భవిష్యత్తులో ఎంతో మంది విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ ముందుకు సాగాలని స్కూల్ యాజమాన్యాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మియాపురం హరీష్ కుమార్, పోలీస్ సిబ్బంది మధుకర్, రంజిత, స్వప్న, రాజయ్య,గంగరాజు, పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా మందిర్‌కు భూమి పూజ

**శాయంపేట ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని గాంధీ చౌక్ సర్కిల్లో శ్రీ షిరిడి సాయిబాబా సత్సంగ మందిర్ నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ లు సిరికొండ మధుసూదనా చారి, బసవరాజ్ సారయ్య, ఎంపీ పసునూరి దయాకర్, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు శాయంపేట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని రవి కోరారు.

## అక్రమంగా ఇసుక గుడుంబా రవాణా చేస్తే కఠిన చర్యలు ఎస్సై

**టేకుమట్ల ఏప్రిల్ 03 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని గర్మిళ్ల పెల్లి గ్రామం లోని వాహనాలు తనిఖీ చేయగా ట్రాలీలో అక్రమ ఇసుక బస్తాలు రావణచేస్తున్న మచ్చ రాకేష్, అలాగే గుడుంబా అమ్ముతున్న దుద్దేటి సమ్మయ్య ను పట్టుకొని మండల తహసిల్దార్ విజయలక్ష్మి ముందు బైండ్ ఓవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక, గుడుంబా రవాణా చేసినట్లైతే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామన్నారు. ఎస్సై ప్రసాద్ వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ, చత్తీస్గఢ్ సరిహద్దుల్లో ఖాకిలా నిఘా...

**వాజేడు, ప్రజాజ్యోతి:** తెలంగాణ, చత్తీస్గఢ్ సరిహద్దు పల్లెలలో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఖాకీలు నిఘాను కట్టుదిట్టం చేశారు. చత్తీస్గఢ్ లో జరుగుతున్న వరుస ఎన్కౌంటర్ లో మావోయిస్టులు మృతి చెందడంతో ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజలు భయాందోళనకి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వాజేడు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలపై గట్టిన నిఘా పెట్టి ఏజెన్సీ గ్రామాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ లు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, ఎవరైనా గ్రామాల్లో సంచరించినట్లయితే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. అదేవిధంగా వాజేడు మండలంలోని ప్రగల్లపల్లి గ్రామం వద్ద వెంకటాపురం, భద్రాచలం, ఏటూరునాగారం, చత్తీస్గఢ్ నుండి వచ్చిపోయే వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టి ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రయాణికుల బ్యాగుల సైతం తనిఖీ చేసి చత్తీస్గఢ్ లో జరిగిన ఎన్కౌంటర్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై మావోయిస్టు కదలికలపైన నిఘా పెట్టి మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడవులను జల్లడపడుతూ ముందస్తు తనిఖీలు చేపట్టారు. ఏజెన్సీ గ్రామంలో పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతూ గిరిజనులను మావోయిస్టుల ప్రలోభాలకు లోనవ్వకుండా అలాగే సైబర్ క్రైమ్ లపై అవగాహనలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న భానుడు.. తస్మాత్ జాగ్రత్త..

- నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు - తల పానీయాలవైపు ప్రజల పరుగులు
- రానున్న మూడు రోజులు మరింత తీవ్రతరం - అత్యధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- జాగ్రత్త వహించాలంటున్న వైద్యులు





**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)** ఎండాకాలం ప్రారంభం నుంచే భానుడు భగభగమంటున్నాడు. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఎండ సాయంత్రం ఆరుగంటలైనా తగ్గడంలేదు. ప్రతిరోజూ 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఉదయం 11 గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్న పరిస్థితి. అత్యవసరం అయితే తప్పా ప్రజలు బయటకు రాని పరిస్థితి. ఒకవేళ ఎండలో వెళితే వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంది. దీంతో ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానియాలు తాగుతున్నారు. మరో మూడు రోజులపాటు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈక్రమంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

**అప్రమత్తమైన ఆరోగ్య శాఖ..**

రోజురోజుకి ఎండల తీవ్రత పెరుగుతున్నందున రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జిల్లాలకు పలు మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని తెలిపింది. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఎండ తీవ్రతను తట్టు-కోనేందుకు తగిన సౌకర్యాలు ఉండేలా చూడాలని చెప్పింది. ముందస్తు అప్రమత్తత అవసరమని సూచించింది. ప్రజలు అనారోగ్యం బారిన పడకముందుగానే తగు జాగ్రత్తల దిశగా వారిలో అవగాహన కల్పించేందుకు ఆరోగ్య శాఖ కార్యా చరణ ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపింది.

**సాధారణానికి మించి..**

ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతోంది. గత రెండు వారాలుగా పగటి పూట ఉష్ణోగ్రతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. సూర్యుడు మరింత మండుతున్నాడు. సాధారణానికి మించి రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 'మే' ను తలపించేలా ఎండలు ప్రభావం చూపుతున్నా మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటే ప్రజలు జంకే పరిస్థితులు తలెత్తాయి. ఉద్యోగులు, వ్యాపారులు, పనిపై బయటికొచ్చే వారు ఉష్ణతాపంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. గొడుగులు పట్టుకొని, టవళ్లు, టోపీలు, మహిళలైతే చీరకొంగులు తలపై చుట్టుకొని రోడ్డెక్కుతున్నారు. దీంతో రద్దీగా ఉండే రహదారులన్నీ మధ్యాహ్నం వేళ నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. వడగాలులు వీస్తుండడంతో సాయంత్రం 7గంటల వరకు వేడి ప్రభావం ఉంటోంది. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు కొబ్బరి బొండాలు, శీతల పానియాలతోపాటు ఫ్రిజ్‌లు, మట్టి కుండల్లోని నీటిని తాగుతున్నారు. ఇండ్లల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీ లేకుంటే ఉక్కపోతను భరించలేకున్నారు. ఈక్రమంలో రోడ్ల వెంట టోపీలు, మట్టి కుండలు, కూలింగ్ అద్దాల అమ్మకాలు జోరందుకున్నాయి. ఉదయం 12గంటలలోగా పనులు ముగించుకోవాలని.. సాయంత్రం 4గంటల తర్వాతే బయటికి వెళ్లడం శ్రేయస్కరమని వైద్యులు సూచిస్తున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు ఉదయమే పనులు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఎండలో తిరిగితే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. మే, జూన్ వరకు ఎండల ప్రభావం ఉండనున్నది.

**వడదెబ్బ లక్షణాలు:**

వడదెబ్బ తగిలిన వారిలో కాళ్ల వాపులు,కళ్ళు తిరగడం, శరీర కండరాలు పట్టుకోవడం, తీవ్రంగా జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అధిక చెమట పట్టడం,తల తిరిగి పడిపోవడం వంటివి జరిగితే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి సత్వరమే వైద్యం అందించాలి.

**ప్రాథమిక చికిత్స:**

వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నిడకు తీసుకెళ్లాలి. చల్లని నీరు,ఐస్ తో ఒళ్ళంతా తుడువాలి. చల్లని గాలి తగిలేలా చూడాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరిబొండాలు, లేదా చిటికెడు ఉప్పు,చక్కెర కలిపిన నిమ్మరసం గ్లూకోజ్ ద్రవణం లేదా ఓరల్ డి హైడ్రేషన్ ద్రవణం (ఓఆర్ఎస్)త్రాగించవచ్చు. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలోకి వెళితే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

**ప్రజలకు అందుబాటులోఉన్నాం..**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పలు గ్రామాల నుంచి వచ్చే వారికి అందుబాటులో ఉంటూ చికిత్స చేస్తునాం.. ఇక్కడ అన్ని మందులు అందుబాటులో ఉన్నాయి. రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగుతుండడంతో ఉపాధి కూలీలకు సలహాలు, సూచనలు ఇస్తున్నాం.

## రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో పాల్గొన్న డిగ్రీ విద్యార్థులు




**బిచ్కుంద ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే జిజ్ఞాస పోటీ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(%ూ%)బిచ్కుంద లోని బి.ఏ విద్యార్థినిలు ఎకానమిక్స్ విభాగంలో " ఎస్టడీ ఆఫ్ సోషియో ఎకనామిక్ అగ్రికల్చర్ లేబర్ ఇన్ బిచ్కుంద మండల్ కామారెడ్డి జిల్లా "అనే అంశం ఎంపిక కాబడింది. డాక్టర్ జి. వెంకటేశం , పర్యవేక్షణలో నేడు పుష్పలత, సాత్విక, అరుణ, వైష్ణవి, అపర్ణ, విద్యార్థుల బృందం హైదరాబాద్ లోని బేగంపేట్ మహిళా కళాశాలలో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జి , ఒక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థుల కు ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ సోషల్ సైన్సెస్ డీన్, ఉస్మానియా యూనివర్సిటీ ( %×జూూ=%) వారి చేతులమీదుగా సర్టిఫికెట్ ల తో సత్కరించి అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు హర్షం వ్యక్త%శీ% చేసారు.

## దొడ్డి కొమురయ్య 97వ జయంతి ఘనంగా నిర్వహించారు



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 03** రామరెడ్డి మండల పరిధిలోనీ గొల్లపల్లి గ్రామంలో కురుమ సంఘం కులపెద్దలు మరియు రామరెడ్డి మండల కురుమ సంఘం అధ్యక్షులు పాల మల్లేశ్ అద్వర్యములో దొడ్డి కొమురయ్య 97 వ జయంతి సందర్బంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కురుమ సంఘం మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణా సాయుధ పోరాట ప్రారంభమవడానికి భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం ఉద్యమంగా పోరాటం చేసిన దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణం. తెలంగాణా సాయుధ పోరాట చరిత్ర అని తలుచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్య కురుమ ఉమ్మడి వరంగల్ ని కడివెండి గ్రామంలో ఒక సాదారణ కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబములో జనిమించిన కొమురయ్య కురుమ ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంగం కుల పెద్దలు కె. శివరాజు, భీరయ్య కురుమ, సంఘం యూత్ అధ్యక్షులు కె.నరేష్.,రెడ్డి మల్లేశ్, జె.సుమన్, జె.నాగరాజు, జెపి.మహేష్,జె.రాజేశ్వర్, కె.ప్రవీణ్, కె.మధు, జె.మధు, జె.నరేష్, గణేష్,కె.నర్సింలు, జె.భను, గ్రామ కులపెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దు

- జిల్లా రెవెన్యూ కలెక్టర్ చంద్రమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 3.** ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర చెల్లిస్తామని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని జిల్లా రెవెన్యూ అధికారులకు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. బిక్కనూరు మండలం జంగంపల్లి, పెద్ద మల్లారెడ్డి గ్రామాలలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి రైతులు విక్రయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి మల్లికార్జున బాబు, సహకార సంఘాల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్ల ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 3.** త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్ల ర్యాండమైజేషన్ నిర్వహించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఎల్లారెడ్డి ,కామారెడ్డి, జుక్కల్ సెగ్మెంట్ లకు కేటాయించిన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. కేంద్ర ఎన్నికల మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరిస్తూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, నరేందర్, ఖాసీం అలీ, మదన్ లాల్, శ్రీకాంత్ ఎన్నికల విభాగం అధికారులు అనిల్ కుమార్, ఇంద్ర ప్రియదర్శిని, ఉమలత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

- అక్రమంగా మద్యం నిలువ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు

**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 3** మండల కేంద్రంలోని గండివేట్ గ్రామానికి చెందిన బండారి రామకృష్ణ ఇంటి నందు మద్యం నిల్వలపై సోదా చేయగా అతని దగ్గర 35 వేల రూపాయల అక్రమ మద్యం దాదాపు180 క్వార్టర్ మద్యం సీసాలను స్వాదినపరుచుకొని అతనిపై కేసు నమోదు చేయడమైనదని సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు. గ్రామాలలో మధ్యమ అమ్మకాలు చేసే ప్రతి ఒక్కరి పైన కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు.



## రాజంపేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రాజంపేట ఏప్రిల్ 03( ప్రజా జ్యోతి):-** రాజంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిఎసిఎస్ కేంద్రంలో రైతులు తమ వరి ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రటరీ వెంకటేశ్వర్ శర్మ, మానిటరింగ్ అధికారి మమత, ఏ ఈ ఓ శ్రీకాంత్, సహకార సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా కిషన్



**రాజంపేట ఏప్రిల్ 03( ప్రజా జ్యోతి):-** రాజంపేట మండలంలోని అన్నారం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కిషన్ ఎన్నికైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నూతన కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందరికీ అందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

**(ప్రజాజ్యోతి, నందిపేట్)** తెలంగాణ సాయుధ పోరాటయోధుడు తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు భూమికోసం భుక్తి కోసం పోరాడినటువంటి యోధుడు శ్రీ దొడ్డి కొమురయ్య యొక్క 97వ జయంతిని ఆర్మూర్ నియోజకవర్గ కురుమ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొండకుర్ దేవన్న ఆర్మూర్ నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షుడు కేజీ సురేష్ నందిపేట్ మండలం కురుమ సంఘం



అధ్యక్షులు ఓరికే భోజన్న, ఉపాధ్యక్షులు బోగన్న తల్వేద ఎంపిటిసి సందుల లింగం, మండల నందిపేట్ మండల కురుమ సంఘం యూత్ అధ్యక్షులు రాజశేఖర్, యువ నాయకులు ఎత్తిన సురేష్ బెండు మల్లేష్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 03 :** అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల బరువు కొలతలు మరియు యాప్ నమోదు పలు కార్యక్రమాలపై అవగాహన కల్పించినట్లు సిడిపిఓ జానకి తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని వీరగుట్ట ప్రభుత్వ పాఠశాలలో మండలంలోని 32 అంగన్వాడి కేంద్ర కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని మండల సూపర్వైజర్ ప్రమీల రాణి నేతృత్వంలో నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలకు నూతనంగా వచ్చినటువంటి బరువు సూచికల కొలతల మిషన్ పై అవగాహన కల్పించారు. అంగన్వాడి కార్యకర్తలు డోర్ టు డోర్ చేపట్టే సర్వే నమోదును యాప్ లో ఏ విధంగా చేయాలని దానిపై అవగాహన కల్పించారు. చిన్నారుల బరువు కొలతలను కూడా ఎప్పటికప్పుడు మిషన్ ద్వారా తీసి వాటిని కూడా యాప్ లో నమోదు చేయాలన్నారు. జిల్లా పిడి ఆదేశాల మేరకు ఫోటోలను ఎప్పటికప్పుడు యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశత్తు నదిలో మునిగి ఒకరి మృతి

**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 03 :** ప్రమాదవశత్తు నదిలో నీట మునిగిపోయి ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. ఎస్సై కథనం మేరకు రెంజల్ మండలంలోని తాడిబీలోలి గ్రామానికి చెందిన నాయక పోడు సాయికుమార్ (21) అనే యువకుడు నదిలో నీట మునిగి చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు గ్రామానికి చెందిన హనుమంతరావు వద్ద పశువుల కాపరిగా పనిచేస్తున్నాడని, బర్రెలను తీసుకొని నది వైపు వెళ్లి వస్తుండగా నదిలో ప్రమాదవశత్తు నీట మునిగి పోగా ఈత రాకపోవడంతో, మృత్యువాత పడినట్లు మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపాం

## ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 3.** పీఆర్సీ,పదోన్నతులు కోరుతూ డిసెంబర్ 29, 2020లో హైదరాబాద్ లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించిన సందర్భంగా ఉపాధ్యాయ సంఘం, జాక్టో నేతలు చావ రవి,టీ.లింగారెడ్డి, జీ.సదానందం గౌడ్ లపై గత ప్రభుత్వం అక్రమంగా పెట్టిన క్రిమినల్ కేసులను ఎత్తివేయాలని దివ్యాంగ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం (డేటా)రాష్ట్ర అధ్యక్షుడు జంగం శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూ,ఉపాధ్యాయుల శ్రేయసుకు పాటుపడుతున్న రాష్ట్ర నాయకులపై అక్రమ కేసులు బనాయించడం సరికాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఆయా నేతలపై పెట్టిన క్రిమినల్ కేసులు ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ట్విట్టర్ ద్వారా తెలిపినట్లు వారు తెలిపారు.

## రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ఎంతో పవిత్ర మైనవి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మౌలాలి,ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి):** రంజాన్ మాసంలో ముస్లింలు చేపడుతున్న ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రమైన వని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవా రం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హజరైన మౌలాలికి చెం దిన పలువురు ముస్లిం లను 'ఎమ్మెల్యే' పూల మా ల, శాలువలతో ఘనంగా సన్మానించి వారిని అభి నందించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ..ముస్లింలు నెల రోజుల పాటు ఎంతో నియమ నిష్టలతో ఉప వాసం చేస్తుంటారని ఇది స్ఫూర్తి దాయకమన్నారు. ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఇఫ్తార్ విందు నివ్వటం సాటి మానవుడి గా మన ధర్మమన్నారు. ఇఫ్తార్ విందు అనేది ఆక లి పరమమార్ధం తెలుపు తుందన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు , సీనియర్ నేత మహ్మద్ ఉస్మాన్, బిఆర్ఎస్ మల్కాజిగిరి మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి హబీబుద్దీన్,మౌలాలి డివిజన్ నాయకులు నవాబ్, షౌకత్,ఎండి షరీఫ్, ఎండి ఆక్బర్ తదితరులను ఎమ్మెల్యే శాలువతో ఘనంగా సన్మానించారు

# నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.5.48 లక్షలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 3: తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.5.48 లక్షలు వచ్చిందని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం భక్తుల మధ్య లెక్కించారు. మూడు నెలలకు సంబంధించిన హుండీ ఆదాయం లెక్కించగా వచ్చిన ఆదాయం ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేయడంతో పాటు దేవాదాయశాఖ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆలయ ఈవో శివ రుద్రప్ప, తునికి ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సిబ్బంది రాజు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాములు, నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు భక్తులు ఉన్నారు.

# ఈవీఎం మిషన్ల మొదటి విడుత ర్యాండమైజేషన్ పూర్తి

* జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనుచౌదరి



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: లోక్ సభ ఎన్నికలు 2024 ఈవీఎం మిషన్ల మొదటి విడుత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పేర్కొన్నారు.లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ లో ఈవీఎం మీషన్ల రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి నేతృత్వంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు రెవెన్యూ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు ఈవిఎం మిషన్ల లో బాలెట్ యునిట్స్ 1439, కంట్రోల్ యునిట్స్ 1439, వివి ప్యాట్ 1611 మిషన్ల ను నియోజక వర్గ ఎఆర్ఓ లకు అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఎఆర్ఓ రామ్మూర్తి, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి కె. లింగ మూర్తి, బిజేపీ పార్టీ ప్రతినిధి కళ్యాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



కొల్చారం ప్రజాజ్యోతి: నాయిని జలాల్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలుముల సుహాసిరెడ్డి ఆదేశాల మేరకు నాయిని జలాల్ పూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ చిన్న రాయన్నఎం జలాల్పూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు. మాజీ ఉపసర్పంచ్ దాసు రాములు, ఊర చెరువు ఆయకట్టు మాజీ చైర్మన్ నాయిని వెంకట్ నర్సింలు,మాజీ వార్డ్ మెంబర్ కొప్పుల విట్టల్. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి సింగ్ నాయక్. శంకర్ నాయక్. సుమన్ నాయక్ తదితరులకు కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, వజ్రాల చంద్రశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి జలాల్పూర్ మాజీ ఉపసర్పంచ్ గొల్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

# రిజ్వానా అబ్రార్ మసీదు ప్రార్థనలు



జహీరాబాద్ ఏప్రిల్ 03 : జహీరాబాద్ నగరంలోని మొహల్లా భరత్ నగర్, రిజ్వానా అబ్రార్ మసీదు యొక్క ముఫ్తీ సయ్యద్ ముదస్సర్ జునైద్, ఇమామ్ మరియు ఖతీబ్, తరావీలో పవిత్ర ఖురాన్‌ను పూర్తి చేసే ఆశీర్వాదం పొందారు. రంజాన్ సందర్భంగా జమియత్ ఉలేమా జహీరాబాద్ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ ముజీబ్ సాహిబ్ ఖాస్మీ హత్తుకునే ప్రసంగం చేశారు. ఇందులో హజ్రత్ ప్రస్తుత పరిస్థితుల్లో ఖురాన్ సందేశాన్ని హైలైట్ చేశారు. బస్తీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ అబ్దుల్ ఖాదిర్ సాహిబ్, హసన్ సంజారి మసీదు ఇమామ్ హఫీజ్ ఖవాజా, సయ్యద్ జలాలుద్దీన్, మొయినుద్దీన్ సాహిబ్ మరియు మసీదు యొక్క ఇతర బాధ్యులు,మసీదు ఆరాధకులు హాజరయ్యారు.

# హామీలను నేరవెర్చి ఓట్లు అడగండి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి డిమాండ్



హుస్నాబాద్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నేరవెర్చి ఓట్లు అడగాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మిరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తోకలసి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో రైతులను ఆదుకుంటామన్న హామీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణామాఫీ చేస్తానని చేయలేదని రైతు డిక్లరేషన్ పెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2 లక్షల రుణామాఫీ, వడ్లకు రూ. 500 బోనస్, యాడదికి రూ. 15 వేలు రైతు బంధు, అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రగాల్బాలు పలికి, రైతులను నట్టేట ముంచిన పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. నిన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఒక్క రోజు రైతు దీక్ష చేస్తే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అవాకులు, చవాకులు పేల్చుతున్నారని, రాష్ట్రంలో అధికారంలో ఉన్నమని మరిచిపోయే, ఇంకా ప్రతి పక్షంలో ఉన్నవారిలా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడడం అవివేకమన్నారు. ప్రభుత్వంలో ఉండి రైతులకు ఇచ్చిన హామీలను నేరవెర్చకపోవడం మీ ప్రభుత్వ అసమర్థత కాదా అని ప్రశ్నించారు. రైతన్నకు అండగా ఉండేందుకు బండి సంజయ్ కుమార్ పోరాడితే, ఇలాంటి చావకబారు మాటలు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చేంత వరకు బీజేపీ పార్టీ రైతులకు అండగా ఉంటుందని, రైతన్నలు ఆత్మస్థైర్యాన్ని కోల్పుకుండా ఉండాలని, రైతుల పక్షాన ఉద్యమించేది బీజేపీ పార్టీ మాత్రమేనని అన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సతీష్, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ వేణు గోపాల్ రావు, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, చిగురుమామిడి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, విద్యాసాగర్ రెడ్డి, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, పట్టణ పదాధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

# రైతులు వరి కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని సరస్వతి

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 3: రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని సరస్వతి పేర్కొన్నారు. బుధవారం ఐకెపి కొనుగోలు కేంద్రాలకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని పీర్య తాండ, పీర్ల తండా, కుకుట్లపల్లి, సలభత్పూర్, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిని సరస్వతి మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులు దళారులను ఆశ్రమించకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని ఆమె అన్నారు. జిల్లాలో ఐకెపి ద్వారా 96 సెంటర్లను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా మహిళలు సెంటర్లను నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ప్రభుత్వం క్వింటాలకు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 నిర్ణయించిందని తెలిపారు కార్యక్రమంలో డిపిఎం మోహన్ ఏవో సప్న జాదవ్ ఏపిఎం సంగమేశ్వర్ సీసీలు నాగరాజు రమేష్ గ్రామ మహిళా అధ్యక్షులు సువర్ణ మొగులయ్య లలిత సామెల్ ఏఈఓ రాజశేఖర్ గౌడ్ రైతులు తదితరులు ఉన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్‌లకు రెస్పాండ్ కావద్దు

చేర్యాల సిఐ శ్రీను



చేర్యాల ప్రజాజ్యోతి : తెలంగాణ సైబర్ సెల్ టి 4C ఆదేశానుసారం బుధవారం సైబర్ జాగ్రూక్త దివాస్ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు చేర్యాల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు జరుగుతున్న సైబర్ నేరాల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ దామోదర్‌ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ టెక్నాలజీ బాగా పెరిగింది టెక్నాలజీ మంచి గురించి అందిపుచ్చుకోవాలి మనిషి మనుగడా టెక్నాలజీతో ముడిపడి ఉందని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటున్నారని జాబ్స్ ఉన్నాయి ఆఫర్లు ఉన్నాయి గిఫ్టు వస్తాయని ఎన్నో రకాలుగా మోసం చేస్తున్నారని వాటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు, మిలిటరీ ఆఫీసర్లను తక్కువ రేటుకు కార్లు బైకులు అమ్ముతామని జాబ్స్ ఇప్పిస్తామని రకరకాలుగా సైబర్ నేరాలు జరుగుతున్నాయి, అన్నిటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమరపాటుగా ఉంటే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లే గుర్తు తెలియని వ్యక్తులు పంపించే బ్లూ కలర్ లింక్స్ గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే రెస్పాండ్ కావద్దని మన యొక్క బ్యాంకు డీటెయిల్స్ ఓటీపీ నెంబర్లు ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు.సైబర్ నేరస్తుల వలలో చాలామంది ఉద్యోగస్తులు యువకులు, విద్యార్థినిలు మహిళలు మోసపోతున్నారని తెలిపారు దురాశ దుఃఖానికి చేటు డబ్బులు ఊరికే రావు అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకొని మోసపోవద్దని సూచించారు, సైబర్ నేరాల నివారణ గురించి తెలంగాణ పోలీసులు సైబర్ సెల్ కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, మీకు తెలిసిన వారెవరైనా, మీ బంధువులు మీ స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు.క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డు మోసాలు కూడా జరుగుతున్నా క్రెడిట్ కార్డ్ అమౌంట్ పెంచుతామని డెబిట్ కార్డు లాక్ అయిందని రకరకాల మోసాలతో ప్రజలను సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు వీటిపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు జిల్లాలో సైబర్ నేరాల నివారణ గురించి షీటీమ్ సిబ్బంది, పోలీస్ కళా బృందం కనువిప్పు అనే కార్యక్రమాల ద్వారా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మీ గ్రామాలలో ఉన్న ప్రజలకు, బంధువులకు స్నేహితులు ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే జాతీయ సైబర్ హెల్ప్ లైన్ 1930 గురించి తెలిపి అవగాహన కల్పించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కరుణ, హుస్నాబాద్ షీ టీం బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బపై అవగాహన



జగదేవపూర్, ఏప్రిల్3 (ప్రజాజ్యోతి): జగదేవపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వడ దెబ్బ పైన అవగాహన సదస్సు ఎంపీపీ బాలేశం గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యతిధులుగా డాక్టర్ సత్యప్రకాష్, డాక్టర్ రాజశేఖర్ ఎంపీటీసీ లు కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, కేశమైన మహేష్ హాజరైయ్యారు. సందర్భంగా వారు మా ట్లాడుతూ వడ దెబ్బకు గురికాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలు సరిపడ నీళ్లు త్రాగాలి సూర్యారశ్మి నేరుగా పడకుండ జాగ్రత్త వహించాలి మధ్యాహ్నం 12నుండి 4 గంటల మధ్య ఇంటిలోనే ఉండాలని వడ దెబ్బకు గురి లక్షనాలు ఎండలో పనిచే యడం ఆల్కహాల్, టి కాఫీ స్వీట్ చల్లని పనియాలు తీసుకోవడం చెప్పులు లేకుండా ఎండలో బయట నడవడం వంటివి చేయకూడదని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఇక్బాల్ మండల ప్రత్యేక అధికారు లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ సెక్రటరీలు హాస్పిటల్ సిబ్బంది జితేందర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు స్వార్థ ప్రయోజనాలకు వెళ్లారు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : బీఆర్ఎస్ పార్టీ టికెట్టు,మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు సహాయ సహకారాలతో గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరడం అంటే తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమే అని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకుల తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ లో సమయంలో పార్టీలో ఆ విలువ లేదని ఆరోపించారని గుర్తు చేశారు.పార్టీ టికెట్ పై గెలిచి వారికి,వారి కుటుంబాలకు చాలా రకాల లబ్ధి చేకూర్చుకొని ఇప్పుడు బి అర్ ఎస్ పార్టీపై పార్టీ నాయకులపై అబాండాలు వేయడం వారికి తగదు అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



జగదేవపూర్, ఏప్రిల్3(ప్రజాజ్యోతి): రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి వసంతారావు, ఏపీఎం ఆనంద్ అన్నారు. బుధవారం మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో తిగుల్, మునిగడప గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి ధాన్యంలో తాలు, తేమశాతం లేకుండా రైతులు తీసుకురావాలని కోరారు. అలాగే వడగండ్లపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు బాబు నాగరాజు, ఏఈఓలు శరణ్య, విఓఏలు పాల్గొన్నారు.

# నిరుపేద వధువు కుటుంబానికి బియ్యం పంపిణీ



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విజయలక్ష్మి-రాజు ల కూతురు లాస్య వివాహానికి బుధవారం 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఫౌండేషన్ తడకమడ్ల ఈశ్వరయ్య మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు.నిరుపేదలను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ఎప్పటికీ ముందుంటుందని అన్నారు.ఉన్నదాంట్లో ఎంతో కొంత దానం చేయడం తృప్తిని ఇస్తుందన్నారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ లగిశెట్టి నర్సింహులు,విటల్,తరుణ్ కుమార్ పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

* షెడ్యూల్ కాస్ట్ సేవక్ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ

కంగ్టి, ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి) భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఈనెల 14న ఘనంగా నిర్వహించేందుకు తడ్కల్ కేంద్రంగా పరిసర 14 గ్రామాల తో ఏర్పడిన షెడ్యూల్ క్యాస్ట్ సేవక్ సమాజ్ కమిటీ అధ్యక్షులు ముత్యాల సాయిలు ఒక ప్రకటన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్14న కళాకారుల బృందం ఏర్పాటు చేయడం జరిగిందని కంగ్టి, తడ్కల్ పరిసరాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ సభను పెద్ద ఎత్తున సక్సెస్ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పోతుల పోతుల సంజీవులు, ప్రధాన కార్యదర్శి గైని మారుతి, గైని జైపాల్, కేసరి గోపాల్, బాయిదొడ్డి సాయిలు, శ్రీపతి, గంగారాం, జలీల్, భీమయ్య, రాజు, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 24 గంటల ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ ఏర్పాటు

* ఎస్ ఈఈ జానకిరాముల



మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి: మెదక్ పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ ఏర్పాటు చేయటం జరిగిందని మెదక్ ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) జానకీరాములు తెలిపారు .మెదక్ పట్టణంలో విద్యు త్తు సిబ్బంది ఇరవై నాలుగు గంటల పాటు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటారు .విద్యుత్ సమస్యల పై మెదక్ పట్టణంలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఫోన్ నంబర్లకు 08452-222382, మొబైల్ నంబర్ 7382616080 కు సంప్రదించాలని తెలిపారు .అదే విధంగా మెదక్ జిల్లాలో ప్రస్తుతం డిమాండ్ 593 మెగా వాట్లు మరియు విద్యుత్ వినియోగం 9.7 మిలియన్ యూనిట్లు సరఫరా ఉన్నదని ఎస్ఈ జానకీరాములు తెలిపారు.

# బీబీ పటేల్ సమక్షంలో బిజెపిలో చేరిన శ్రీరామ్ యూత్ సభ్యులు



అల్లాదుర్గం ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం పట్టణ శ్రీరామ్ యూత్ అసోసియన్ సభ్యులు 50 మంది బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ వారిని సాధారణంగా కాషాయకండువ కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. పట్టణ టిఆర్ఎస్ వార్డు సభ్యులు దుర్గేష్, శ్రీరామ్ యూత్ నారాయణ కార్యదర్శి నరసింహులు, ఆధ్వర్యంలో సభ్యులు బిజెపిలో చేరారు.

# రాయికోడ్ చౌరస్తా ఎస్ఆర్ఆర్ ట్రేడింగ్‌లో ఘరానా మోసం



జహీరాబాద్, ఏప్రిల్ 03( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ చౌరస్తాలోని ఎస్ఆర్ఆర్ ట్రేడింగ్ లో ఘరానా మోసం జరుగుతోందని పలువురు నినియోగదారులు ఆరోపించడం కలకలం రేపుతున్నది. వస్తువుల ధరపై నకిలీ ఎమ్మార్పీ రేట్లు ముద్రించి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వస్తువుపై తయారుదారు ముద్రించిన ఎమ్మార్పీ ధరపై ఎస్ఆర్ఆర్ ట్రేడింగ్ పేరుతో ఎమ్మార్పీ ధరను పెంచి చూపుతున్నారని దానిపై డిస్కౌంట్ పేరుతో వినియోగదారులను దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవల ఓ వినియోగదారులు నోట్ బుక్స్ కొనుగోలు చేసేందుకు వెళ్లగా ఈ వ్యవహారం బయటపడిందని అధిక ధరలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఎస్ఆర్ఆర్ ట్రేడింగ్ పై సంబంధింత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో నీలం మధు గెలుపు ఖాయం

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు కాయమని కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారబోయిన పర్శారాములు యాదవ్ అన్నారు. బుధవారం కొండపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపతి రెడ్డితో కలిసి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సిర్సనగండ్ల గ్రామానికి చెందిన వెంకటేశ్ గౌడ్, రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన అల్లెపు యాదగిరి లకు కిసాన్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా నియామక పత్రాలు అందజేశారు. నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మండల అధ్యక్షులు పర్శురాములు, సహకరించిన గణపతి రెడ్డి, రవీందర్ గౌడ్, భాను, కుంచెం రవిలకు నూతనంగా ఎన్నికైన సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మధ్యాహ్న సమయాల్లో బయటకు రావొద్దు ఇంచార్జ్ ఎంపీడీవో ఎస్ అజయ్ కుమార్

నవాబుపేట్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా రోజు రోజు పెరుగుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారని నవాబుపేట్



ఇన్చార్జ్ ఎంపీడీవో ఎస్ అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా అధికారులు తగు సూచనలు చేయాల్సిందిగా కలెక్టర్ తెలపడం జరిగిందన్నారు. ఎండలో పనిచేయడం, ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని తెలిపారు. పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని తెలిపారు. మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండడం శ్రేయస్కారమన్నారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎక్కువగా నమోదవడం, విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారని తెలిపారు.

## ఈనెల 8న మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఇన్చార్జ్ ఎంపిడిఓ ఎస్ అజయ్ కుమార్.

నవాబుపేట్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)

ఈనెల 8వ తేదీన సోమవారం రోజు ఉదయం 11 గంటలకి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో ఎస్ అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ అధ్యక్షతనలో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు మండల స్థాయి అధికారులు పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా తెలిపారు.

## అర్ధరాత్రి ఇసుక దోపిడి

**-కట్టడి చేసిన కరణ్ కోట్ పోలీసులు**

**-రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్**

**-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి**

తాండూర్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి :-

ప్రభుత్వం అధికారికంగా ఇసుక తరలించేందుకు అన్ని రకాలుగా వెసులుబాటు కలిగించినప్పటికీ ఇసుక దోపిడీకి అడ్డువదు లేకుండా పోయింది. బుధవారం రోజు అర్ధరాత్రి వేళలో రెండు ఇసుక ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి చేరుకొని రెండు



ట్రాక్టర్లను పట్టు కోవడం జరిగిందని ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే తాండూర్ మండలం వీర్శెట్టిపల్లి గ్రామ శివారులోని కాగ్నా వాగులో నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు చెప్పారు. నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి నదిలో నుండి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు ట్రాక్టర్ నంబర్ టిఎస్ 34 టీబీ 7502 గోలూరు గ్రామానికి చెందిన డ్రైవర్ సత్తర్ శాల తుకారాం, మరో ట్రాక్టర్ నంబర్ టిఎస్ 07 ఈపి 5337 గోలూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పటాకి రాజు ఇరువురిని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. అత్యాశకు పోయి అనవసరంగా ఇబ్బందులకు గురికావొద్దని ఎస్సై విఠల్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ ఎందుకు అలా చేస్తున్నారో కూడా గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

తాండూర్ ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి:-

ఈనెల 5న నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రజా సంఘాల నాయకులు తాండూర్ కౌన్సిలర్ శోభరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తాండూర్ నియోజకవర్గంలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తాండూరు పట్టణంలో ఈనెల 5న నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు

అలాగే ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావ్ పూలే,ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సైతం అధికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు ఇచ్చి తీసుకోవాలన్నారు. ఇంతటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సైతం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు డి అంజిలయ్య, బలరాం,వై రాములు, దాసు,నర్సిములు, రఘు, లచ్చప్ప, దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో అధికారులదే కీలకపాత్ర

**విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావు**

తాండూరు ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి :-

వచ్చే నెలలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులు , ఇతర సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని తాండూరు ఆర్డీఓ, చేవెళ్ళ సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రావు సూచించారు. బుధవారం రోజు తాండూరు పట్టణం ప్రభుత్వ నెంబర్ 1 ఉన్నత పాఠశాలలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతి అధికారిపై నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ నిపుణులతో చర్చించాలని సూచించారు. అదేవిధంగా శిక్షణ కార్యక్రమానికి తాండూర్ నియోజకవర్గం నుంచి సుమారు 300ల మంది అధికారులు ఎన్నికల శిక్షణ తరగతులకు హాజరు కావాల్సి ఉండగా 257 మంది మాత్రమే హాజరు కావడంతో శిక్షణకు గైరాజర్ అయినా



అధికారులపై మండిపడ్డారు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి ప్రతి అధికారి విధిగా హాజరు కావాలని సూచించారు. ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు తారాసింగ్, కిషన్, వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, మునీరుద్దీన్, రేవెన్యూ, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం సేకరించాలి

**- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,**

వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం సేకరించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ అన్నారు,బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో 2023-24 రబి (యాసంగి) వరి ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల సంస్థ,శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2023-24 యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలుకు అన్ని విధాల సిద్ధంగాఉండాలన్నారు.ఇప్పటికే 8 మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని,రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో కేంద్రాలను ప్రారంభించి వరి ధాన్యం సేకరణకుసంసిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎవరైనా పొరపాటు చేసినట్లు మా దృష్టికి వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.జిల్లాలో ఐకెపి,పిఏసియస్, డీసీఎంఎస్,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 122 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని సేకరించనున్నట్లు ఆయన తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో కావలసిన సౌకర్యాలు తూకం మిషన్లు,టార్పాలిన్స్ ,గన్ని బ్యాగులు,తేమ మీటర్స్, ప్యాడి క్లీనర్స్,లైటింగ్ తదితర మౌలిక వసతులు అన్ని అందుబాటులో ఉంచాలని ఆయనఆదేశించారు.

జిల్లాలో ఈ సంవత్సరం యాసంగిలో వ్యవసాయ శాఖ అంచనా మేరకు లక్ష 93 వేలకు పైగా మెట్రిక్ టన్నుల దాన్యం కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్-ఏ రకానికి 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయలు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవగాహన సదస్సులో






రావచ్చునని ఆయన అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో కాకుండా,ఎత్తయిన ప్రదేశాలలో వర్షపు నీరు నిలవకుండా,రవాణాకు సౌకర్యవంతంగా ఉండే స్థలాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

వేసవిని దృష్టిలో పెట్టుకొని రైతుల సౌకర్యార్థం టెంట్లు,మంచి నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు.వరి పంటకు జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణ భాయి, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,డిఆర్డిఓ శ్రీనివాస్, డి సి ఓ ఈశ్వరయ్య,డీఎంసిఎస్ మేనేజర్ శ్యాంసుందర్ రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ డీటీలు, ట్రాన్స్ పోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఏం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- జిల్లా కలెక్టర్ సి, నారాయణ రెడ్డి,**

వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)

రానున్న లోక్ సభ ఎన్నికలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఏం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. బుధ వారము కాల్లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించి జిల్లా లో కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు వివి ప్యాట్లు మొదటి దశ రాండమైజేషన్ నిర్వహించారు.ప్రక్రియ పూర్తి చేసి కంప్యూటర్ స్క్రీన్ ద్వారా చూపించారు.జిల్లా లో మొత్తం 1133 పోలింగ్ స్టేషన్లు ఉన్నవని,అదనంగా 15 పోలింగ్ స్టేషన్లు అదనంగా కలుపుకొని మొత్తం 1148పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని బ్యాలట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు, 25% శాతంతో, వివి ప్యాట్లు 40%శాతం తో కలిపి అలాట్ చేయడము జరిగిందని తెలిపారు,మూడు రౌండ్లు పూర్తి అయి న తర్వాత ఫైనల్ చేస్తామన్నారు.జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు వికారాబాద్,తాండూర్,పరిగి, కోడంగల్ నియోజకవర్గాలకు అల్లాట్ చేస్తామన్నారు. మొదటి రాండమైజేషన్ పూర్తి అయిన బ్యాలెట్



యూనిట్ లు 2210, కంట్రోల్ యూనిట్ లు 1637 ,వివి ప్యాట్ లు 1734 , లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. అట్టి జాబితా ను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ ,లింగ్యా నాయక్,ఆర్డిఓలు వాసుచంద్ర, శ్రీనివాస రావు,సెక్షన్ సుపరింటెన్డేంట్ శ్రీనివాస్ నర్సింహా రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల అభ్యున్నతి కోసమే జనగర్జన.

- నియోజకవర్గం నుండి భారీగా జనసమీకరణ.
- ఏప్రిల్ 6న తుక్కుగూడలో 10 లక్షల మందితో జన గర్జన సభ ఏర్పాటు.
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ వెల్లడి.

కొత్తూరు ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ జన గర్జన సభ కార్యక్రమం ఏర్పాటు చేస్తుందని అన్నారు నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈనెల 6న తుక్కుగూడ వద్ద జనగర్జన సభ పై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, సుమారు 15 లక్షల మందితో తెలంగాణ జనగర్జన సభ ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం నుండే 15,000 మందితో జయభేరి మోగిస్తున్నట్లు తెలిపారు.ఆరు గ్యారెంటీలను ఈ ప్రాంతం నుండి గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు.మరోసారి జనగర్జన పేరుతో ప్రారంభించనున్న కార్యక్రమం ద్వారా జయభేరి దించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలన్నీ నెరవేరుస్తామని ఈ సందర్భంగా ఆయన మరోసారి గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మరోసారి దేశ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే,రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డి తదితరుల సమక్షంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మేనిఫెస్టోను ప్రకటించనున్నట్లు గుర్తు చేశారు.ఏప్రిల్ 6న కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోయే మేనిఫెస్టో ఎంతో ప్రధానమైనదని, దానిని తెలంగాణలో ప్రకటించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మహమ్మద్ అలీ బాబర్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్ కె చెన్నయ్య సుదర్శన్ గౌడ్, జంగా నరసింహులు యాదవ్ వీరేశం అంగనూరు బసవప్ప ఎంపీటీసీలు,కొమ్ము కృష్ణ,ఎలికట్ట శ్రీశైలం,మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపద్యంలో మధ్యాహ్న సమయాల్లో ప్రజలు బయటకు రావద్దు,

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,**

వికారాబాద్,ప్రతినిధి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న కారణంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని జిల్లా కలెక్టర్ అన్నారు.ముఖ్యంగా వృద్ధులు,పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని,ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా అధికారులు తగు సూచనలు చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. ఎండలో పనిచేయడం,ఆటలాడటం



చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని తెలిపారు.పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు,పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని తెలిపారు.మద్యం, చాయ్,కాఫీ,స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండడం శ్రేయస్కారమన్నారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎక్కువగా నమోదవడం,విపరీతమైన చెమట,దాహం వేయడం, మగత,బలహీనత, తలతిప్పడం,కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తంగా ఉంటూ వైద్యులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి, నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)

ప్రతి నెల ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈవి ఎం స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.బుధవారము స్తానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఇవిఏం స్ట్రాంగ్ రూమ్ దగ్గర పూర్తి బద్రత,పోలీస్ బందోబస్తు వీటన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.చుట్టూ పరిసరాలను పరిశీలించి అక్కడున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు.త్రాగు నీరు మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ సిబ్బంది కి ఆదేశించారు.రిజిస్టర్ లను తనిఖీ చేసిరిజిస్టర్ లో సంతకాలు చేశారు. కలెక్టర్ తో పాటు తహసిల్దారు లక్ష్మి నారాయణ,ఎన్నికల విభాగం శ్రినివాష్,నర్సింహా రెడ్డి ఉ



న్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమ లేవట్లు వేస్తున్న రియల్టర్లు పట్టించుకోని అధికారులు

కీసర. ఏప్రిల్.03(ప్రజా జ్యోతి)

కీసర మండలం గోదుమకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 101 వెలసిన అక్రమ లే అవుట్, అటువైపు కన్నెత్తి చూడని అధికారులు.అధికారులు ప్రజాప్రతినిధుల అండదండలతో గోదుమకుంటలో అక్రమ లే అవుట్లు వేస్తున్న రియల్టర్లు, పట్టించుకోని అధికారులు

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మూడున్నర ఎకరాల భూమిలో లే అవుట్ చేస్తున్నారు, ఇప్పటికే ఇందులో రోడ్లు, డ్రైనేజీ వేస్తూ మంజీరా కనెక్షన్లు కూడా



ఇస్తుండటం గమనార్హం, ఇందులో అర ఎకరా గ్రామ పంచాయతీకి సంబంధించిన కుంట కూడా కబ్జాకు గురైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై కొందరు రియల్టర్లు ఈ అక్రమ లే అవుట్ చేస్తున్నట్టు సమాచారం.ఈ అక్రమ లే అవుట్ కారణంగా ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల గండి పడుతున్నా రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు వెంటనే స్పందించి అక్రమ లే అవుట్ పై చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

## పట్టణంలో రోడ్ల మరమ్మత్తులు

# చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

– కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎన్ఎస్‌యుఐ మాజీ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజాజ్యోతి) :** పట్టణంలో రోడ్లన్నీ గుంతల మయం కావడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి రోడ్ల దుస్థితిని బాగుపరిచి ప్రజలను ఆదుకోవాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ మాజీ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలో పలువాడల్లో రోడ్లన్నీ గుంతల మయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా కారులు,ఆటో రిక్షాలు, మోటార్ బైకులు, తీవ్రంగా దెబ్బ తింటున్నాయన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని బాటసారులు సైతం రాత్రి వేళల్లో నడుస్తున్న తరుణంలో గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారన్నారు. అధికారులు లకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.ఇందులో భాగంగా 22వ వార్డులో ఏ గల్లిలో చూసిన ఆ గల్లీలో సిసి రోడ్లు గుంతలమయం కావడం మూలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టణంలోని రోడ్లపై దృష్టి సారించి రోడ్లను బాగుపరచాలని ఆయన కోరారు.ఇదిలా ఉంటే మిషన్ భగీరథ పనుల కోసం చేసిన పనులలో భాగంగా అప్పుడు గుంతలు తవ్వి ఎట్టకేలకు పూడ్చి వేశారని అలాగే వదిలివేయడం మూలంగా రోడ్లన్నీ గుంతల మయం అయ్యాయని ఆయన పేర్కొన్నారు.అప్పటి 24 వ వార్డు కౌన్సిలర్ గా కీర్తిశేషులు తాళ్లపల్లి లక్ష్మమ్మ పనిచేస్తున్న సమయంలో రోడ్లన్నీ అద్దంలో తలపించేవని ఆయన పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పట్టణంలో నెలకొన్న రోడ్ల దుస్థితిని బాగు చేయాలని ఈసందర్భంగా అధికారులను కోరారు.

## సైబర్ నేరాలతో పాటు, సైబర్ భద్రత పై

# ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

– సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహనపై

ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహణ

– సైబర్ సెల్ డిఎస్పి డివి రంగారెడ్డి





**మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి) :** సైబర్ నేరాలతో పాటు సైబర్ భద్రతపై ప్రజలందరు అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెల్ డి.ఎస్.పి డివి రంగారెడ్డి అన్నారు బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లాలోని మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల జ్ఞానోదయ డిగ్రీ కాలేజీలోని విద్యార్థులకు, సైబర్ భద్రత,సైబర్ నేరాలపై అవగాహన సదస్సును పోలీసులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ డి వి రంగ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపైఅవగాహనకల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో వాట్స్‌అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారని వాటిని వాడేటప్పుడుతీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకుసూచించాలన్నారు.ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాలనియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సిఉంటుందన్నారు. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరిఅన్నారు. ఈకార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ టి ఎస్ పి డివి రంగారెడ్డి, మెట్ పల్లిడి.ఎస్.పిఉమామహేశ్వర్రావు, మెట్ పల్లి సీఐ, ఎస్ఐ లతో పాటు పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి



**మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపడుతున్న రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని డివిజన్ కన్వీనర్ ఎరుకల రమేష్ లు కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహనీయుల మాసోత్సవాల్లో బాగంగా ఏప్రిల్ 2 నుంచి 8 వరకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందిస్తే మన దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకున్నామన్నారు. కానీ ఈనాడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసమైపోతున్నాయని వాపోయారు. స్వేచ్ఛగా జీవించే, మాట్లాడే హక్కును కోల్పోతున్నామని, ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రజలను కులాలుగా మతాలుగా విడగొట్టి మనువాద వారసత్వాన్ని అమలు చేస్తుందని వారు ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, పీడిత సామాజిక వర్గాలను సంఘటిత పరిచి రాజ్యాంగాన్ని రక్షిస్తూ మనువాద పాసీజాన్ని పాతర వేయడానికి జాతీయ మాలమహానాడు బాధ్యతగా రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యంగ రక్షణ యాత్రను చేపట్టిందన్నారు. ప్రజాస్వామిక వాదులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఈ యాత్రకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలన్నారు. అదే విదంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నా గడ్డం వంశీ అభ్యర్థిత్వాన్ని మాలలందరు బలపర్చి పార్లమెంట్ ఎన్నికల్లో వంశీ గెలుపుకు సహకరించాలని కోరారు. అలాగే మాల కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రెసిడెంట్ జంజర్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు అప్పాల పోచమల్లు, నాయకులు బడికల లింగన్న,దాసరి గట్టయ్య, బడికెల మనోజ్, పొనగంటి రమేష్, జంజర్ల చందర్, జంజర్ల శ్రవణ్, రాజులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాద్దాం

– దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి



**మంథని, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** మంథని పట్టణంలో యాదవ సంఘం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనమైన నివాళు లార్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి,పోరాట స్పూర్తినీ ప్రపంచానికి చాటిన నిప్పు కణిక దొడ్డి కొమురయ్య అని అన్నారు.సాయుధ రైతంగ పోరాటంలో భాగంగా 40 వెల ఎకరాలను భూస్వాముల నుండి లాక్కొని పేద ప్రజలకు పంపిణి చేశారు.నైజాం నుండి విముక్తి పోరాటంలో 10 వెల మంది అమరులయ్యారు.దొడ్డి కొమురయ్య యొక్క జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ కుర్మ సంఘం జిల్లా నాయకులు కన్నెబోయిన కిష్టా స్వామి,కన్నెబోయిన ఓదెలు,డివిజన్ నాయకులు మాదరబోయిన కిషన్, మిరాల చంద్ర శేఖర్ ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్, ఇరుగురాల ప్రసాద్,మంథని కిష్టయ్య,ప్రసాద్ లు పాల్గొన్నారు.

## 24 వ వార్డులో పర్యటించిన

# కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి పట్టణంలోని 24వ వార్డులో బుధవారం హలో గుడ్ మార్నింగ్ కోరుట్ల అనే కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వార్డులో పాల్గొని వార్డులోని సమస్యలను అన్ని విధాలుగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో కలిసి తేనీరును సేవించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వాడులో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనకు తెలియజేస్తే త్వరిత గతిన పనులు చేయిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవాబ్ చర్లపల్లి ఆనంద్ గౌడ్, రమేష్, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,లతో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా మొదటి దశ ఈవీఎం ర్యాండమైజేషన్ పూర్తి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

– మొదటి దశ ర్యాండమైజేషన్‌లో

జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవిఎం యంత్రాల కేటాయింపు

ఆన్ లైన్ ద్వారా మొదటి దశ ఈవిఎం

యంత్రాల ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్






**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఏప్రిల్ –03:** లోక్ సభ ఎన్నికలలో వినియోగించే ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు జె అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో, రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ మొదటి దశలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లాలో ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించడం జరుగుతుందని, రెండవ దశలో ఈవీఎం యంత్రాలను రిటర్నింగ్ అధికారి పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపు చేస్తారని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు ప్రస్తుతం ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మనకు అవసరం ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు కంటే 25 శాతం అదనంగా, వివిప్యాట్ లు 40 శాతం అదనంగా కేటాయించడం జరుగుతుందని, వీటిని కలిపి ర్యాండమైజేషన్ చేసామని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేశామని అన్నారు.మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు అందించారు, ఈ.వి.ఎంలు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్ రూంకు తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామని అన్నారు. లోక్ సభ ఎన్నికలు దగ్గరవుతున్న నేపథ్యంలో నామినేషన్ సమయంలో పాటించాల్సిన నియమ, నిబంధనలు, ఎన్నికల ప్రచార ఖర్చుల నమోదు మార్గదర్శకాలు, గరిష్ట ఎన్నికల ప్రచార ఖర్చు పరిమితి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గుర్తించిన స్టార్ క్యాంపెనర్ల ప్రచార ఖర్చు నమోదు మార్గదర్శకాలను కలెక్టర్ వివరించారు. హెలిపాడ్ కోసం అనుమతులను జిల్లా ఎన్నికల అధికారి అందిస్తారని, పార్లమెంటు స్థాయిలో వినియోగించే వాహనాలకు రిటర్నింగ్ అధికారి, జిల్లాలో వినియోగించే వాహనాలకు జిల్లా ఎన్నికల అధికారి అనుమతి ఇస్తారని, స్టార్ క్యాంపెనర్ల ప్రచార సమయంలో వారు వినియోగించే వాహనాల ఖర్చు పార్టీ పరిధిలో జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి. హనుమా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

– పెద్దపల్లి ఆర్డీఓ బి గంగయ్య

– పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌లో నిర్వహించిన 5కే రన్‌లో పాల్గొన్న ఆర్డిఓ



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ –03:** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహించిన ఓటరు అవగాహన 5కే రన్ లో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య ఏ.సి.పి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ లతో కలిసి పాల్గొని జెండా ఊపి 5కె రన్ ను ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అమర్ నగర్, మసీద్ చౌరస్తా, జండా చౌరస్తా, సుభాష్ విగ్రహం, కమాన్ మీదుగా తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 5కే రన్ ను నిర్వహించారు. పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ, రాబోయే లోక్ సభ ఎన్నికల దృష్ట్యా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించు కోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసు కోవాలని, జాబితాలో తమ పేరు లేని పక్షంలో వెంటనే నూతన ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు సమర్పించాలని, పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు పాల్గొని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, తహాశీల్దార్ రాజ్ కుమార్, మునిసిపల్, రెవెన్యూ ఉద్యోగులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యంటీఆర్ఎస్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తిరుమల



**గోదావరిఖని, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ (యంటిఆర్ఎస్ఎస్) పెద్దపెల్లి జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా మేకల తిరుమల పేరును మంగళవారం యం టీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు అశోక్ ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ ఖైరతాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో యంపి అభ్యర్థిగా నియామక పత్రాన్ని మేకల తిరుమలకు పార్టీ వ్యవస్థాపకులు అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం అశోక్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం, సేవారంగం, జర్నలిస్టుగా ఎన్నో రంగాల్లో మంచి గుర్తింపుని తెచ్చుకున్న మేకల తిరుమలను తమ పార్టీ తరఫున పెద్దపల్లి పార్లమెంట్ పోటీ లో ఉంచుతున్నట్లు తెలిపారు.పెద్దపల్లి ప్రజలు తిరుమల కు మద్దతు ఇవ్వాలని కోరారు.అనంతరం తిరుమల మాట్లాడుతూ తనపై నమ్మకం తో ఎం టిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన జాతీయ అధ్యక్షులు అశోక్ ,సహకరించిన పార్టీ ఇతర నాయకులకు,కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయి



**సుల్తానాబాద్, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి):** వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై కార్యాలయాలకు వస్తుంటారని వేసవికాలం దృష్ట్యా మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతారని వాటిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయడంజరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీ ఓ దివ్య దర్శన్ రావు ఎంపీఓ ఫయాజ్ అలీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపు

– ఉమ్మడి కరీంనగర్ డిసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ



**కథలాపూర్, ఏప్రిల్ 3(ప్రజాజ్యోతి):** తెలంగాణలో ప్రస్తుతం బిజెపి పార్టీకి వ్యతిరేక గాలి వీస్తోందని తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని నిర్ణయించుకున్నారని, ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపే ఉందని ఉమ్మడి కరీంనగర్ డీసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి దేశంలో అధికార మార్పిడి ఖాయమని అన్నారు. తొలి నుంచి పేదల పార్టీగా..అణగారిన బహుజన వర్గాలకు అండగా నిలిచే పార్టీగా కాంగ్రెస్ కు ఇప్పుడు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఆదరణ పెరిగిందన్నారు. మోడీ దేశానికి ప్రమాదమని నిరుద్యోగులు మోడీ ప్రభుత్వం పైన రగిలి పోతున్నారని ప్రతిపక్ష కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఉనికి లేదన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన గ్యారెంటీల అమలు పట్ల ప్రజలు ఆకర్షితులైనారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

## నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా పాశం రాజేందర్ రెడ్డి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** 2024 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన పాశం రాజేందర్ రెడ్డిని నియమించారు. బండి ఇవన్నీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ,శ్రీధర్ బాబు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మిత్రులు సుంకేట్ అన్వేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. నాపై ఉంచిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా కరీంనగర్ పార్లమెంట్ కు సంబంధించి సిరిసిల్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ గా పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుటకు ప్రతి గ్రామంలో ఓటర్ వద్దకు వెళ్లి ఆరు గ్యారెంటీ స్కీం లలో భాగంగా మహిళలకు ఇచ్చిన బస్సు ఫ్రీ 200 యూనిట్ల వరకు విద్యుత్ ఫ్రీ 500 రూపాయలకే గ్యాస్ మరియు రానున్న రోజుల్లో చేపట్టేటువంటి రైతు భరోసా రైతు బీమా 500 రూపాయలబోనస్ కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేసి కాంగ్రెస్ వైపు వారు ఓటు వేసేలా కాంగ్రెస్ కార్యకర్తల వెంట ఉండి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించడానికి నా సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు.

## అఖిల్ కుటుంబానికి మంత్రి పొన్నం పరామర్శ



**కరీంనగర్, ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి):** మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు అఖిల్ కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అఖిల్ అకాల మరణం చెందడం పట్ల పొన్నం ప్రభాకర్ దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన అఖిల్ కుటుంబాన్ని ఆదుకుంటామని, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహ్సిన్, టిపిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజ్, మహమ్మద్ అమీర్, ఇమ్రాన్, షహబాస్ తదితరులు పాల్గొన్నారు.



## మోడీ హయాంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

పడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎంలను జైలుకు పంపుతున్నారని, ప్రతిపక్షాలను దర్యాప్తు సంస్థలతో ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అకౌంట్స్ ఫ్రీజ్ చేసి ఎన్నికల ప్రచార ప్రక్రియకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. ఇకపోతే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదని... వాళ్లకు సున్నా సీట్లంటూ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ మిగలదన్నారు. వారు ఎంతగా అవినీతికి పాల్పడ్డారో నిత్యం చూస్తూనే ఉ



న్నామని అన్నారు. 13 -14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికికి ప్రమాదం వచ్చిందని గుర్తించిన నేతలు కావాలనే కాంగ్రెస్‌పై అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దతు ధరకు కొనుగోలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటలు సప్లై , డిమాండ్ పెరిగినా విద్యుత్ కోతలు ఉండవన్నారు. కరువు బీఆర్ఎస్ హయాంలోనే మొదలైందన్నారు. జలాశయాల్లో నీళ్లు లేవని 2 జూలై 2023 నే గుర్తించారని.. పదేళ్ళలో మీరు చేయనివి తాము 100 రోజులో చేశామన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై ఫోన్ టాపింగ్ అస్త్రం ఉపయోగించారని విమర్శించారు. ఫోన్ టాప్పింగ్ కి పాల్పడి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఏ4గా రాధాకిషన్‌రావు

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తుల ప్రొఫైల్స్ రూపొందించారని, ఇది అధికార దుర్వినియోగం కిందికే వస్తుందన్నారు. తర్వాత ఆధారాలు మాయం చేయడంతో పాటు హార్డ్‌డిస్కుల వంటి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారని, అందుకే నిందితులను అరెస్టు చేశామని విన్నవించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో గత నెల 23న భుజంగరావు, తిరుపతన్నలను పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మర్నాడు న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ప్రణీత్‌రావుతో కలిసి వీరిద్దరూ ప్రైవేటు వ్యక్తులపై నిఘా పెట్టినట్లు అంగీకరించారని అందులో పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబరు 4న నాగోల్‌లోని మూసీ వంతెన వద్ద హార్డ్‌డిస్కులను నదిలో వేసినట్లు ఈ కేసులో తొలుత అరెస్టయిన ప్రణీత్‌రావు మార్చి 21న అంగీకరించాడని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఆయన చెప్పిన చోట వెతికి పదుల సంఖ్యలో ధ్వంసమైన హార్డ్‌డిస్కులు ఉన్నాయి. నీటి అడుగు నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. మార్చి 22న ప్రణీత్‌రావును స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కార్యాలయానికి తీసుకెళ్లామని అక్కడ 12 ఆల్‌ఇన్‌వన్ సిస్టమ్స్, ఏడు సీపీయూలు, ఒక ల్యాప్‌టాప్, ఒక మానిటర్ స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. హార్డ్‌డిస్కులను కత్తిరించినప్పుడు తెల్లటి అల్యూమినియం పొడి పడిందని దాన్ని ఎలక్ట్రీషియన్ గదిలో గుర్తించి సేకరించినట్లు వివరించారు. ఎస్ఐబీ కార్యాలయం వెనక కొన్ని దస్త్రాలు దహనం చేసినట్లు ఆయన చెప్పగా అక్కడ కాలిపోగా మిగిలిన స్పైరల్ బైండింగ్ పుస్తకం, కొన్ని ధ్రువపత్రాలతోపాటు సీసీ టీవీ దృశ్యాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పొందుపరిచారు. ఎస్ఐబీలో పనిచేస్తున్న కొత్త నరేష్‌గౌడ్ అనే ఉద్యోగిని విచారించినప్పుడు తోటి సిబ్బందితో కలిసి ఎన్నికలప్పుడు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు, వారి అనుచరుల డబ్బు రవాణాపై నిఘా పెట్టి దాన్ని పోలీసులు స్వాధీనం చేసుకునేలా చూశామని అంగీకరించినట్లు రిమాండు రిపోర్టులో తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో సస్పెండైన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల ఐదు రోజుల పోలీసు



కస్టడీ మంగళవారం ముగిసింది. దాంతో వారిద్దరికీ వైద్య పరీక్షలు నిర్వహించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో గత నెల 23న వీరిద్దర్నీ పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో 5 రోజుల విచారణకు అదుపులోకి తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో వీరి పాత్రపై ఆరా తీశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫోన్ ట్యాపింగ్‌లో భుజంగరావు కీలకపాత్ర పోషించగా, డబ్బు తరలింపులో తిరుపతన్న ప్రమేయం ఉందని.. ఇదే విషయాన్ని వీరిద్దరూ అంగీకరించినట్లు తెలుస్తోంది. విచారణలో ప్రధానంగా ఎవరి ప్రోద్బలంతో ట్యాపింగ్ చేయాల్సి వచ్చింది, ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశారు, ఆ సమాచారాన్ని ఎవరికి చేరవేశారు అన్న వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారు. అలాగే ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు డబ్బు చేరవేతలోనూ వీరు చురుగ్గా పాల్గొన్నట్లు దర్యాప్తులో వెల్లడి అయ్యింది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ కేసులో ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై నాంపల్లి కోర్టు విచారణ జరిపింది. ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. అయితే కౌంటర్ పై ఏప్రిల్ 8 వాదనలు వింటామని తదుపరి విచారణను వాయిదా వేసింది. మరో వైపు ఇదే కేసులో రిటైర్డ్ ఏఎస్పీ వేణుగోపాల్‌రావును పోలీసులు విచారిస్తున్నారు. బంజారాహిల్స్ స్టేషన్ లో డీసీపీ విజయ్ కుమార్ ,జూబ్లీహిల్స్ ఏసీపీ ఆధ్వర్యంలో విచారణ జరుపు తున్నారు. వేణుగోపాల్ రావును విచారించిన తర్వాత ఈ కేసులో అరెస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అలాగే భుజంగరావు, తిరుపతన్నలు ఏప్రిల్ 6 వరకు జ్యూడిషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీళ్లిద్దరు చంచల్ గూడ జైలులో ఉన్నారు. వేణుగోపాల్ రావు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేసి పదవీ విరమణ పొందారు. అనంతరం వేణుగోపాల్ రావును ఎస్ఐబీలో అడిషనల్ ఎస్పీ(ఓఎస్డీ)గా అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు నియమించారు. ప్రణీత్‌రావు, రాధాకిషన్ రావుతో కలిసి వేణుగోపాల్‌రావు కూడా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టారు.

## ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి

మొదటిపేజీ తరువాయి..

పోస్టర్ ను రిలీజ్ చేశారు. రైల్వే పెట్రోలియం సంస్థల్లో ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైల్వే, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు.. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా నిఘా విస్తృతం చేస్తామన్నారు సీఈఓ వికాస్ రాజ్. నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తరలింపు, నిల్వలపై నిఘా పెంచాలని ఆర్డర్స్ పాస్ చేశారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఎస్పీలతో ఆయన గతంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైల్వేతో పాటు పెట్రోలియం సంస్థల్లో ఓటరు అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు ఈసీ అధికారులు తెలిపారు.



## రేవంత్‌పై అవాకులు చవాకులు
# మానాలి

మొదటిపేజీ తరువాయి..

తాము పద్ధతి ప్రకారం పనిచేస్తామన్నారు. మిషన్ భగీరథ తప్పుడు స్కీం అని వ్యాఖ్యలు చేశారు. తాము తెచ్చిన వాటర్ మేకానిజం కంటిన్యూ చేయొద్దని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తప్పు అని అన్నారు. తమ ప్రభుత్వం గురించి కేటీఆర్ రైతులను అడిగితే తెలుస్తుందని.. తాము ఏం చేస్తామో సంవత్సరంలో చేసి చూపిస్తామన్నారు. రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్‌లో రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి రైతును మోసం చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో నాటి సీఎం, వ్యవసాయ మంత్రికి రైతుల కోసం ఎన్ని విజ్ఞాపనలు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వర్షాలుపడలేదని.. కాంగ్రెస్ పాలనలో కరువు వచ్చిందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది కోసం బీఆర్ఎస్ హడావిడి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేశారు.




## కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనలు

న్యూఢిల్లీ,ఏప్రిల్3: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను ఈడీ అరెస్టు చేసింది. దీనిని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యాజ్యాన్ని విచారించిన అనంతరం జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. రాబోయే ఎన్నికల్లో మొదటి ఓటు వేయకముందే ఆప్ పార్టీని కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాదించారు. కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన కేసు అని కోర్టుకు తెలిపారు. అరెస్టు కారణంగా ఆయన లోక్‌సభ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేరని చెప్పారు. రాజ్యాంగ విరుద్ధంగా అరెస్టు చేశారని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఈడీ తరపున ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఈ కేసులో డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేశారని కోర్టుకు చెప్పారు. లిక్కర్ కేసులో డబ్బుకు సంబంధించి న వ్యవహారాన్ని గుర్తించామని హవాలా ద్వారా వందకోట్ల రూపాయలు ఆప్ పార్టీకి అందాయని చెప్పారు. వాటిని గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారన్నారు. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్ని నిర్ణయాలు ఆయనే తీసుకుంటారని, ఆప్ మీడియా ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ లిక్కర్ కేసులో కీలకపాత్ర వహించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలుకు తరలించారు. ఘటనపై ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు ఆయనను జైల్లో పెట్టారని ఆరోపించారు. ఈ నియంతృత్వ పాలనకు దేశ ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమే బీజేపీ, ఈడీల లక్ష్యమనే విషయం అర్థమైందన్ని ÷ర్ అయ్యారు.

## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

చెందినట్లు సమాచారం. ఇప్పటివరకూ ఏడుగురు వ్యక్తులు చనిపోగా, మరో 10 మంది వరకు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు పక్కనున్న మరో పరిశ్రమకు వ్యాపించాయి. చుట్టుపక్కల వారిని సాధ్యమైనంత త్వరగా అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన వారిని, మృతదేహాలను సంగారెడ్డిలోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న సిబ్బంది ఫైరిరజన్లతో అక్కడికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కంపెనీలోపల ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయి అక్కడ భయానక వాతావరణం కనిపిస్తోంది.



## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో 13మంది నక్సల్స్ మృతి

మొదటిపేజీ తరువాయి..

మంగళవారంనాడు మొదలైన ఈ ఎన్‌కౌంటర్ బుధవారంతో ముగిసిందని భద్రతా బలగాలు ఒక అధికారిక ప్రకటనలో తెలిపాయి. పలువురు నక్సల్స్ గాయపడినందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పాయి. బిజాపూర్ ఎన్‌కౌంటర్ వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ తెలియజేస్తూ, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లలో ఇది పెద్ద విజయమని అన్నారు.గంగలూరులో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో వెయ్యి మందికి పైగా భద్రతా బలగాలు పాల్గొన్నట్టు చెప్పారు. ఏప్రిల్ 1, 2వ తేదీల్లో కొనసాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 13 మంది నక్సల్స్



హతమయ్యారని, వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పెద్ద సంఖ్యలో నక్సల్స్ గాయపడినట్టు సమాచారం ఉందన్నారు. ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్న ప్రాంతం నక్సల్స్‌కు సురక్షిత ప్రాంతంగా ఉందని, గత మూడు నెలల్లో కొత్తగా 16 భద్రతా శిబిరాలు ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. బలగాలు సుమారు 20 కిలోమీటర్ల మేర అడవులు, పర్వతాల మీదుగా బలగాలు ప్రయాణించి, నైట్ విజన్ బైనాక్యులర్లు, అధునాతన ఆయుధాలతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు. వెస్ట్ బస్తర్ డివిజన్ గంగలూర్ ఏరియా కమిటీకి చెందిన కంపెనీ-2 ఇచ్చిన సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టామని, నక్సలైట్ ఆర్గనైజేషన్‌లో నెంబర్ 2గా అత్యంత శక్తివంతమైన గ్రూప్‌ను బిజాపూర్ జిల్లాలో కనుగొన్నామని ఐజీ చెప్పారు. రెండు రాత్రుల పాటు జరిగిన ఈ ఆపరేషన్‌లో మంగళవారం వరకూ 10 మంది నక్సల్స్ మృతదేహాలను, బుధవారం ఉదయం మరో 3 మృతదేహాలను, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మృతులలో మహిళలు సైతం ఉన్నట్టు చెప్పారు.

## బిజెపిలో చేరిన బాక్సర్ విజేందర్ సింగ్
### దేశ అభివృద్ధి కోసమే అని వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఏప్రిల్3: లోక్‌సభ ఎన్నికల వేళ బాక్సర్ విజేందర్ సింగ్ భారతీయ జనతా



పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ నేతలు వినోద్ తావ్డే, రామ్‌వీర్ సింగ్ బిధూరి, రాజీవ్ బబ్బర్ సమక్షంలో బుధవారంనాడు పార్టీలో చేరారు. అనంతరం ఆయన ఒక ట్వీట్‌లో దేశ అభివృద్ధి, ప్రజాసేవ చేసేందుకు బీజేపీలో ఇవాళ చేరాను అని ప్రకటించారు. విజేందర్ సింగ్ హర్యానాలో రాజకీయ ప్రాధాన్యత కలిగిన జాట్ సామాజిక వర్గానికి చెందినవారు. విజేందర్ సింగ్ గతంలో కాంగ్రెస్ సభ్యుడిగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సౌత్ ఢిల్లీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే, బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి చేతిలో ఓటమి చవిచూశారు. కాంగ్రెస్ పార్టీ ఈసారి ఆయనను మధుర నియోజక వర్గం నుంచి ఎన్నికల బరిలోకి దింపాలనే ఆలోచనలో ఉందనే ప్రచారం ఇంతకుముందు జరిగింది. మధుర నుంచి బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ హేమమాలిని మరోసారి ఎన్నికల బరిలో ఉన్నారు. కాగా,. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టినప్పుడు కూడా హర్యానాలోని కర్నల్‌లో ఆయనతో కలిసి విజేందర్ సింగ్ పాల్గొన్నారు. బాక్సింగ్ రంగంలో దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిన విజేందర్ సింగ్ 2010లో ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందుకున్నారు.

## తైవాన్‌లో భారీ భూకంపం

మొదటిపేజీ తరువాయి..

భూకంపం వల్ల వచ్చిన సునామీ అలలు తైవాన్ తూర్పు తీరంలోని హువాలియెన్ పట్టణాన్ని తాకాయి. పెద్ద ఎత్తున భవనాలు ధ్వంసమయ్యాయి. ఒక ఐదంతస్తుల భవనం 45 డిగ్రీల కోణంలో ఒరిగిపోవడం చిత్రాల్లో కనిపిస్తోంది. రాజధాని తైపీలో అనేక భవనాల్లో పగుళ్లు వచ్చాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

జపాన్‌లోని కొన్ని దీవుల్లోనూ పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఒకినావా ద్వీప సమూహంలో మూడు మీటర్ల వరకు సునామీ అలలు ఎగిసిపడే ప్రమాదం ఉందని జపాన్ హెచ్చరించింది. భూకంపం సంభవించిన 15 నిమిషాలకు భారీ అల యొనగుని ద్వీపాన్ని తాకినట్లు తెలిపింది. మియాకో, యేయామా ద్వీపాలకు కూడా సునామీ ముప్పు పొంచి ఉందని వెల్లడించింది. 1999 తర్వాత తైవాన్‌ను ప్రభావితం చేసిన అతిపెద్ద భూకంపం ఇదేనని నిపుణులు చెబుతున్నారు.



## శివబాలకృష్ణకు బెయిల్

మొదటిపేజీ తరువాయి..

వెళ్లరాదని శివబాలకృష్ణకు ఆదేశించింది. ఆయన సోదరుడు శివ నవీన్‌కు సైతం బెయిల్‌ను ఇచ్చింది. ఇంతకు ముందు శివబాలకృష్ణ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు కొట్టివేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శివ బాలకృష్ణ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఆయన వద్ద రూ.250 కోట్ల విలువైన ఆస్తులను ఏసీబీ గుర్తించింది. శివ బాలకృష్ణ పేరిట బినామీల పేరుతో 214 ఎకరాల భూమి, ఏడు ఇండ్లు, ఒక విల్లా ఉన్నట్టు ఏసీబీ అధికారులు విచారణలో గుర్తించారు. వీటితో పాటు కుటుంబసభ్యుల పేరుతో 29 ఎ÷-లాట్లు ఉన్నట్లు తేల్చారు. 19 ఓపెన్ ప్లాట్లు, 7 ప్లాట్లు, 3 విల్లాలు బంధువుల పేరుతో ఉన్నట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడింది. ఇప్పటివరకు బయటపడిన ఆస్తులు రూ.250 కోట్ల విలువ చేస్తాయని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

## మనం ఏ ఒక్కరినో ఎన్నుకోవడం లేదు

**వ్యవస్థలో కొందరిని ఎన్నికుంటాం**
**కూటమి నిర్ణయించే నేతనే ప్రధానిగా ఉంటారు**
**మోడీకి ప్రత్యామ్నాయంపై శశిథరూర్ దాటవేత జవాబు**

తిరువనంతపురం,ఏప్రిల్3: దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావిడి మొదలైంది. ఏప్రిల్ 19న మొదటి దశ పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఈ క్రమంలోనే కేరళ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచిన తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోమారు అదృష్టం పరీక్షించుకోబోతున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ప్రచారంలో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయనకు విలేకరుల నుంచి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ఈ దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రత్యామ్నాయంగా భావిస్తున్న వ్యక్తి ఎవరో చెప్పాలంటూ జర్నలిస్టులు ఆయన్ను అడిగారు. దీనికి థరూర్ తనదైన శైలిలో బదులిచ్చారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఈ ప్రశ్న అసంబద్ధమైనది. అధ్యక్ష వ్యవస్థల్లో మాదిరిగా మనం ఒక వ్యక్తిని ఎన్నుకోవడం లేదు. మన దేశ బహుళత్వం, వైవిధ్యం,



సమ్మిళిత వృద్ధిని సంరక్షించడం కోసం రూపొందించిన విధివిధానాలను పాటించే పార్టీ లేదా సంకీర్ణ కూటమిని ఎన్నుకుంటాం. ఇక్కడ ప్రధాని మోదీకి ప్రత్యామ్నాయం ఎవరంటే.. వ్యక్తిగత అహాన్ని పక్కనబెట్టి ప్రజల సమస్యలపై పోరాడే అనుభవజ్ఞులైన, సమర్థులైన నాయకుల బృందమే. అందులో నుంచి ఎవరిని ప్రధానిగా ఎన్నుకోవాలన్నది తర్వాతి విషయం. మన ప్రజాస్వామ్యాన్ని, భిన్నత్వాన్ని పరిరక్షించడమే ప్రథమ ప్రాధాన్యం అని శశిథరూర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కేరళలోని తిరువనంతపురం నుంచి మూడుసార్లు ఎంపీగా గెలుపొందిన శశిథరూర్.. తాజా ఎన్నికల్లో మరోసారి అక్కడి నుంచే బరిలోకి దిగారు. ఆయనపై భాజపా నుంచి కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పోటీ చేస్తున్నారు. వామపక్షాల నుంచి పన్నియన్ రవీంద్రన్ బరిలో ఉన్నారు. దీంతో ఈ త్రిముఖ పోరు ఆసక్తికరంగా మారింది. రెండో దశలో భాగంగా ఏప్రిల్ 26న ఈ లోక్‌సభ నియోజకవర్గానికి పోలింగ్ జరగనుంది. పార్లమెంటరీ వ్యవస్థలో ప్రధాని నరేంద్ర మోదీ స్థానంలో ఎవరు ఉండాలనే ప్రశ్న అసంబద్ధమైనదని అన్నారు. అధ్యక్ష వ్యవస్థలో మాదిరిగా మనం ఎన్నుకోవడం లేదన్నారు. మేము ఏ ఒక్కరినీ ఎన్నుకోవడం లేదని, పార్టీని లేదా పార్టీల కూటమిని ఎన్నుకుంటామని ఆయన చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967